# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు


2లో...

ఖమ్మం (కల్చరల్)-ప్రభాతవార్త
ఎంతో విశిష్టత కలిగిన కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం కావడంతో ఆలయాలు సందడిగా మారాయి. కార్తీక మాసం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైంది. ఒక వైపు భక్తి పర్వశం, మరో వైపు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 27, అక్టోబర్ 2022 16 పేజీలు


# పడకేసిన.. పల్లె ప్రగతి

- నిధులు లేక సతమతమవుతున్న జీపీలు
- తలలు పట్టుకుంటున్న సర్పంచ్‌లు
- గ్రామాల్లో లోపిస్తున్న పారిశుద్ధ్యం పనులు
- ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం




గ్రామాల్లో పల్లె ప్రగతి పడకేసింది. నిధులు లేమితో గ్రామ పంచాయతీ ల్లో పారిశుద్ధ పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెలలుగా నిధుల కొరతతో సర్పంచ్‌లు పనులు చేయించేందుకు అవస్థలు పడుతున్నారు. గతంలో పల్లె ప్రగతి పథకంలో చేసిన పనులకు నెలల తరబడి బిల్లులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. ప్రతి నెలా మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడంతో పల్లె ప్రగతి పై ప్రభావం చూపుతోంది.

ప్రభాతవార్త, ఖమ్మం :

2 లో..

# జనవరి 1న.. తెప్పోత్సవం

- 23.12.2022 నుండి శ్రీస్వామి వారి అవతారాలు ప్రారంభం
- జనవరి 2వ తేదీన ఉత్తర ద్వార దర్శనం
- జనవరి 13,14,15న విలాసోత్సవాలు
- జనవరి 19న విశ్వరూప సేవ

వైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్సవాల వివరాలు వెల్లడించిన వైదిక కమిటీ



2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : శ్రీభద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ సంవత్సరం జరుగు శ్రీవైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్సవములు, విలాసోత్సవములు, విశ్వ రూప సేవ వివరాలను బుధవారం దేవస్థాన వైదిక కమిటీ వెల్లడించింది. మార్గశిర బహుళ అమావాస్య శుక్రవారం నుండి పుష్యబహుళ పంచమి గురువారం అనగా 23.12.2022 నుండి 12.01.2023 వరకు శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనో త్సవములు జరుగుతాయని తెలియజేశారు.

పుష్యబహుళ షష్టి శుక్రవారం నుండి పుష్యబహుళ అష్టమి ఆదివారం వరకు అనగా 13.01.2023 నుండి 15.01.2023 వరకు విలాసోత్స వములు జరుగుతాయని తెలియ జేశారు. పుష్యబహుళ ద్వాదశి గురువారం అనగా 19.01.2023న విశ్వరూప సేవ జరుగునని పేర్కొన్నారు. 23.12.2022 నుండి పగల్‌పత్తు ఉత్సవాలు ప్రారంభమవుతాయని, పగల్‌పత్తు

## పోలీసుల నిర్ణయం పట్ల
# సర్వత్రా హర్షం

- రాత్రి పదిన్నర దాటితే వ్యాపారాలు చేయొద్దు
- శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అంటున్న ఖాకీలు
- పాల్వంచ పట్టణంలో కఠిన నిబంధనలు అమలు
- ఇక ధోకా లేదంటున్న పట్టణ ప్రజలు
- జిల్లావ్యాప్తంగా అమలు చేయాలంటున్న ప్రముఖులు

పాల్వంచ/కొత్తగూడెం, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణ కోసం, అల్లర్లు గొడవలు జరగకుండా... ప్రజలకు, వారి ఆస్తులకు ఎలాంటి భంగం కలగకుండా ఉండేందుకు... ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఖాకీలు నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు. వారు చేసే సేవలు అంతా ఇంతా కాదు.. 24/7 ఆన్ డ్యూటీలో ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు తామున్నామంటూ భరోసాను కల్పిస్తున్నారు.




2లో...

సినిమాలో హీరో సాయికుమార్ చెప్పే పాపులర్ డైలాగ్ "కనిపించే మూడు సింహాలు చట్టానికి... న్యాయానికి... ధర్మానికి ప్రతిరూపాలైతే... కనపడని ఆ నాలుగో సింహమేరా.. పోలీస్... పోలీస్..." అన్నట్టు... చట్టాన్ని, న్యాయాన్ని,

16లో..

# వేస్ట్ భూములపై సర్వ హక్కులు మావే

-కోర్టు తీర్పే శిరోదార్యం
-పురుషోత్తపట్నం రైతు సంఘం

16లో..

## బోధనేతర సిబ్బంది దరఖాస్తుదారులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు





# పనులను త్వరితగతిన పూర్తి చేయండి

16లో..

- మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్
- అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష



# జనవరి 1వ తేదీన తెప్పోత్సవం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉత్సవాలలో భాగంగా శ్రీసీతారాముల వారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనమి స్తారని తెలియజేశారు. 23.12.2022న అమావాస్య, శుక్రవారం మత్స్యావతారంలో, 24.12.2022 పుష్యపాడ్యమి శనివారం కూర్మావతారంలో, 25.12. 2022న విదియ ఆదివారం వరహావతారంలో, 26.12.2022న తదియ సోమవారం నరసింహా వతారంలో, 27.12.2022న చవితి+పంచమి మంగళవారం వామనావతారంలో, 28.12.2022 షష్టి బుధవారం పరుశురామావతారంలో, 29.12.2022న సప్తమి గురువారం శ్రీరామవతారం(నిజరూప అవతా రం)లో, 30.12.2022న నవమి శనివారం శ్రీకృష్ణా వతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 01.01. 2023న దశమి ఆదివారం శ్రీతిరుమంగై ఆళ్వారుల పరమపదోత్సవము, సాయంత్రం 4 గంటలకు శ్రీస్వామి వారికి గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహించబడునని, దీంతో పగల్‌పత్తు సేవలు సమాప్తి అవుతాయని వైదిక కమిటీ తెలిపింది. 02.01.2023 శ్రీవైకుంఠ ఏకాదశి సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం జరుగునని, అనంతరం తిరువీధి సేవ, రాత్రి 8 గంటలకు రాపత్తు ఉత్సవం ప్రారంభం అవుతుందని, 02.01.2023న శ్రీరామరక్షా మండపం నందు బంగళా డీఎస్‌పీ రాపత్తు ఉత్సవం నిర్వహించను న్నారని, 03.01.2023 ద్వాదశి మంగళవారం శ్రీహరిదాస మండలం (అంబాసత్రం) నందు రాపత్తు ఉత్సవం నిర్వహించబడునని, 04.01.2023 త్రయోదశి బుధవారం శ్రీగోకుల మండపం (శ్రీకృష్ణాల యం) నందు నిర్వహించబడునని తెలియజేశారు. 05.01.2023 చతుర్దశి గురువారం శ్రీరామదాస మండపం (రెవెన్యూ కార్యాలయం)లో, 06.01. 2023న పూర్ణిమ శుక్రవారం గోవింద మండపం (తాతగుడి) నందు, 07.01.2023 పాడ్యమి శనివారం పునర్వసు మండపం నందు పునర్వసు సందర్భంగా నిర్వహించబడునని తెలియజేశారు. 08.01.2023న విదియ + పూర్తి పుష్యమి ఆదివారంన శ్రీరామదూర మండపం (శ్రీఅభయాంజ నేయస్వామి వారి ఆలయం)లో శ్రీస్వామి వారి పట్టాభిషేకం, 09.01. 2023న విధి సోమవారం శ్రీకల్కి అవతారం,దొంగల దోపు ఉత్సవం, విశ్రాంత మండప సేవ నిర్వహిం చనున్నారని, 10.01.2023న తదియ మంగళవారం దమ్మక్క మండపం (పురుషో త్తపట్నంలో) నందు, 11.01.2023న చవితి బుధవా రం రాత్రి శ్రీనమ్మా ళ్వారుల పరమపదోత్సవము రాపత్తు శాత్తుమొరై చిత్రకూట మండపము (ఉభయ వేదాన్తా చార్య పీఠం, శ్రీజీయర్ మఠం వారి సేవ), 12.01. 2023న పంచమి గురువారం శ్రీనృసింహదాస మండపం (పంచాయతీ కార్యాలయం) నందు నిర్వహించనున్నట్లు, దీంతో రాపత్తు అధ్యయ నోత్సవాలు సమాప్తి అవుతాయని తెలిపారు. అదేవిధంగా 13.01.2023 నుండి 15.01.2023 వరకు విలాసోత్సవములు జరుగుతాయని, 13న షష్టి శుక్రవారం దసరా మండపం నందు, 14న సప్తమి శనివారం వనవిహార మండపం (వేస్ట్ ల్యాండ్) నందు, 15.01.2023 అష్టమి ఆదివారం వశిష్ట మండపం నందు (దేవస్థానం సిబ్బంది సేవ) జరుగునని తెలియజేశారు. 19.01.2023న ద్వాదశి గురువారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు విశ్వరూపసేవ నిర్వహించబడునని తెలియజేశారు. అదేవిధంగా రాబోయే జనవరి 12వ తేదీన కూడారై పాశురోత్సవము, 14న భోగి పండుగ, గోదా కళ్యాణం, 15న మకర సంక్రాంతి – రథోత్సవము, ప్రణయ కలహోత్సవము ,16న కనుమ – ఉదయం శ్రీఆండాళ్ అమ్మవారికి తిరువీధి సేవ జరుగునని తెలియజేశారు.

# పడకేసిన పల్లె ప్రగతి

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల ఖర్చులో పారద ర్శకత పాటించేలా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయాలని చర్యలకు పునుకుంది. దీంతో పంచాయతీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తీశారు. నాలుగు నెలలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించడం,రెండు ప్రభుత్వాల నుంచి పైసలు జమ కాకపోవడంతో గ్రామ పంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో కార్మి కులకు అందజేసే జీతాలు పంపిణీ చేయలేని పరిస్థితితో పంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా తాగు నీటి సరఫరా, మురికి కాల్వల శుభ్రం, ట్రాక్టర్ డీజిల్‌తో పాటు నిర్వహణ భారం లాంటి పనులతో గ్రామ పంచాయతీలు సతమతమవుతున్నాయి. అదేవిధంగా చిన్న గ్రామ పంచాయతీల్లో నిధులు లేక పరిస్థితి మరింత దయనీయంగా మారింది. చిన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాలన చేస్తుండగా, మరే ఇతర మార్గాలతో నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యం పనులు కాస్త కొన్ని గ్రామాల్లో ప్రజలే స్వచ్ఛందంగా చేసుకోవడం విశేషం. ఇప్పటికైనా గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

# బోధనేతర సిబ్బంది దరఖాస్తుదారులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నడపబడుతున్న తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి బోధ నేతర సిబ్బంది పోస్టులకు కొరకై దరఖాస్తులను ఆహ్వానించుట కొరకు గత నెల 26వ తేదీన అన్ని దినపత్రికలలో ప్రకటన ద్వారా తెలియజేయడమైనదని, తద్వారా 30వ తేదీ వరకు అభ్యర్థుల నుండి సంబంధిత పోస్టులకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులను తీసుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల యొక్క తొలి మెరిట్ జాబితా ఇది వరకు కేటాయించిన కౌంటర్ల వద్దనే టిటి డబ్ల్యూ ఆర్‌సి బాలురు మణుగూరు, భద్రాచలం నందు నోటీసు బోర్డులో ప్రదర్శించ బడునని, అట్టి ప్రదర్శించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, తప్పిదములు, ఉన్నట్లయితే దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఈనెల 27 నుండి 29 వరకు తెలియజేసి, నివృత్తి చేసుకోవాలని, సంబంధిత రుజువు నకల పత్రాలను సమర్పించాలని ఆయన అన్నారు. తదుపరి అభ్యర్థుల అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తురి మెరిట్ ఆధారంగా సంబంధిత పోస్టుల వారిగా నిబంధనలను అనుసరించి సెలక్షన్ కమిటీ ద్వారా అభ్యర్థులను తగిన పోస్టులలో ఎంపిక చేయబడును అని ఆయన అన్నారు. కావున దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ యొక్క సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

వన భోజనాలతో విందు, వినోదాల్లో మునిగి తేలడం ఈ మాసం ప్రత్యేకత. ఈ మాసంలో దాదాపుగా ప్రతి ఇంట్లో నోములతో పాటు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను జరుపుకుంటున్నారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమైన కార్తీక మాసం నవంబర్ 24వ తేది వరకు ఉంటుంది. కార్తీక మాసం మొదటి రోజైన బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రముఖ ఆలయాన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునే మంగళ స్నానాలు ఆచరించి తమ ఇష్టా దైవాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శైవ దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం ప్రారంభ రోజున గోపూజ, ఆకాశ దీపారంభం, కార్తీక స్నానారంభమవుతుంది. ఈ మాసంలో పరమశివుడిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించడంతో పాటు అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, గోత్ర నామంపై అర్చనలు, అభిషేకాలు, నిర్వహిస్తారు. మహాశివరాత్రి తర్వాత మహేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకునేది ఈ కార్తీక మాసంలోనే. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తారు. క్షీర సాగర మధనంలో ముందుగా వెలువడిన హాలాహలాన్ని (విషాన్ని) సేవించి తన గొంతులో దాచుకోవడంతో ఆ ప్రభావానికి అస్వస్థకు గురైన పరమేశ్వరుడు అగ్ని దేవుడి సహకారంతో కార్తీక మాసంలో పౌర్ణమి రోజున కోలుకోకున్నట్లు పురాణ గాథల్లో చెప్పబడింది. దీంతో కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన రోజుగా కార్తీక పౌర్ణమిని భావిస్తారు. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి వచ్చే నెల 8న రాబోతుంది. పౌర్ణమి చంద్రుడి నిండు వెన్నెల్లో కార్తీక దీపాల వెలుగులు మరింత శోభాయమానంగా ఉంటుంది. ఆ రోజు రాత్రి. ఈ రోజు దీపాల వెలుగుల్లో పూర్తిగా నిన్న దీపావళిని తలిపిస్తుంటుంది. పౌర్ణమి రోజున మహిళలంతా ఉపవాస దీక్షల్లో ఉండి రాత్రికి కార్తీక దీపం వెలిగిస్తారు. కొంత మంది మహిళలు తమ ఇళ్ళల్లోనే కార్తీక దీపాలు వెలిగిస్తే మరికొందరు నదీ, పుణ్య తీర్థాలు, దేవాలయాల ప్రాంగణాలు, పుష్కరిణుల వద్ద 101 మొదల్కొని లక్షా కొవ్వత్తులతో దీపారాధనలు చేస్తుంటారు. అంతేకాకుండా పరమశివుడి కృపను పొందేందుకు ఈ రోజు తమ శక్తి మేరకు ధాన ధర్మాలను సైతం చేస్తుంటారు.

# పోలీసుల నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం

**(మొదటి పేజీ తరువాయి..)**

ధర్మాన్ని కాపాడేందుకు పోలీసులు పాటుపడుతున్నారు. ఎక్కడ ఏ సమస్య, చోరీలు... గొడవలు... హత్యలు ఇలా ఏ విధమైన సంఘటన జరిగినా అక్కడికి వెంటనే చేరుకొని ఆ సమస్యను పరిష్కరిస్తారు. అలాంటి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన నిబంధనలు విధించారు. రాత్రి వేళల్లో ఎవరూ బయటికి రావొద్దని, రాత్రి 10.30 గంటల తరువాత ఎలాంటి వ్యాపారాలు చేయొద్దని, ఇద్దరు ముగ్గురు ఎక్కడ కూడుకున్నా వారిపై చర్యలు ఉంటాయని, అనవసరంగా రోడ్లపై తిరిగే వారిపై చర్యలు ఉంటాయన్నారు. రాత్రి సమయంలో 10.30 గంటలు దాటితే వ్యాపారాలు చేయవద్దంటూ పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్ మంగళవారం నాడు వ్యాపారులను ఆదేశించారు. పాల్వంచ పట్టణంలోశాంతిభద్రతలు మెరుగుపర్చడానికి ఆయన తీసుకున్న నిర్ణయాన్ని పట్టణ ప్రజలు, ప్రముఖులు స్వాగతించారు. అయితే ఈ నిబంధనలు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తే మరింత బాగుంటుందని పలువురు చెప్పున్నారు. ఇందుకు సంబంధించి వారి మనోభావాలు వారి మాటల్లో 'వార్త' ప్రతినిధితో పంచుకున్నారు.

**- వ్యాపారస్తులంతా పోలీసులకు సహకరిస్తాం : చలువాది ప్రకాష్, వర్తక సంఘం కన్వీనర్, పాల్వంచ**



రాత్రి 10.30 గంటలు దాటిన తరువాత ఎలాంటి వ్యాపారాలు చేయొద్దని పోలీసులు చెప్పిన విధంగానే పాల్వంచలోని వ్యాపారులంతా కట్టుబడి ఉంటాం. పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తాం. అయినా పోలీసులు పట్టణంలో అల్లర్లు, గొడవలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిబంధనలు విధించారు. కాబట్టి వ్యాపారుల తరపున పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాం. ఇది పట్టణ ప్రజల రక్షణ కోసమే కదా. పోలీసుల నిర్ణయం బాగుంది. దీన్ని కొనసాగించాలి. మధ్యలో వదిలేస్తే మళ్లీ కథ మొదటికొస్తుంది.

**- పోలీసుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : ఆరుద్ర సత్యనారాయణ, పాల్వంచ పట్టణ హనుమాన్ యువజన సంఘం**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నాం. ఇది శుభపరిణామం. రాత్రి సమయంలో యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో కూడా తె లి య ం క ం ు ం డా ప్రవర్తిస్తున్నారు. ఒంటరిపై బైక్‌లపై వెళ్లే వారితో గొడవలు పెట్టుకొని దాడికి పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా బాగుంది. పట్టణఎస్సై నరేష్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు.



**- చాలా సంతోషంగా ఉంది : లక్కల్ల రజనికాంతి, పీఈటీ, పాల్వంచ**

పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో ఎస్సై నరేష్ తీసుకున్న నిర్ణయం బాగుంది. రాత్రి 10.30 గంటలు దాటిన తరువాత వ్యాపారాలు చేయొద్దని చెప్పడం బాగుంది. ఎందుకంటే షాపులు తెరిచి ఉంచితే అందరూ బయటికి వచ్చికొనుగోలు చేస్తుంటారు.



ఆ సమయంలో మందుబాబులు కూడా రోడ్లపైకి వచ్చి వీరంగం చేస్తుంటారు. ఫ్యామిలీతో బయటికి వస్తే తిరిగి ఇంటికి వచ్చేంత వరకు భయమేస్తోంది. ముఖ్యంగా లేడీస్ ఒంటరిగా వెళ్లలేకపోతున్నాం. ఇక పోలీసులు రంగప్రవేశం చేశారు కదా మాకు మరింత ధైర్యం వచ్చింది. పట్టణంలో శాంతిభద్రతల విషయంలో పోలీసులు తీసుకున్న నిర్ణయం హర్షణీయం.

**- పోలీసుల నిర్ణయం హర్షణీయం: బొల్లెద్దు భవాని, గృహిణి, పాల్వంచ తెలంగాణ నగర్**

పట్టణంలో అల్లర్లు, గొడవలు, దాడులు, హత్యలు జరగకుండా ఉండేందుకు పోలీసులు రాత్రి సమయంలో తీసుకున్న నిర్ణయం బాగుంది. అయితే ముఖ్యంగా బెల్టుషాపులను కూడా నియంత్రిస్తే మరింత బాగుంటుంది. వైన్‌సాపులను మూసివేసినా బెల్టు షాపులను మాత్రం తెరిచే ఉంచుతు న్నారు. దీనివల్ల మందు బాబులు అల్లర్లు సృష్టిస్తు న్నారు. పోలీసులు బెల్టుషా పులపై కూడా యాక్షన్ తీసుకో వాలి. ఏది ఏమైనా పాల్వంచ పట్టణంలో ఎస్సై నరేష్ రాత్రి 10.30 గంటల తరువాత అనవసరంగా బయటికి రావొద్దని చెప్పడం బాగుంది.



**- జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలి : లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు**

కేవలం పాల్వంచ పట్టణానికే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలు చేస్తే మరింత బాగుంటుంది. తాజాగా కొత్తగూడెం ఎంజీరోడ్ గణేష్ టెంపుల్ ఎదురుగా జరిగిన దారుణహత్య కూడా రాత్రి సమయంలో జరిగింది.



ఇలాంటి దాడులు, హత్యలు జరగకుండా ఉండేందుకు పాల్వంచ పట్టణ ఎస్సై ఆధ్వర్యంలో రాత్రి 10.30 గంటల తరువాత వ్యాపారాలు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించడం బాగుంది. అయితే జిల్లా వ్యాప్తంగా ఇదే నిబంధన అమలయ్యేలా జిల్లా పోలీస్ బాస్ చొరవ చూపాలి. అయితేనే మందుబాబులు, అల్లర్లు, గొడవలకు పాల్పడే వారి ఆగడాలు తగ్గి జిల్లాలో క్రైం రేట్ కూడా తగ్గే అవకాశం ఉంది.

# సిపిఎం సీనియర్ నాయకుడు తాజుద్దీన్ మృతి



**ఖమ్మం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం వన్ టౌన్ ప్రాంత మైనార్టీ నాయకులు కామ్రేడ్ తాజుద్దీన్ గుండెపోటుతో ఖమ్మంలో మృతి చెందారు. ఖమ్మంలోని నిజాంపేటలోని ఆయన స్వగృహంలో తాజుద్దీన్ మృతదేహంపై సిపిఎం పార్టీ జెండాను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు కప్పి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర సభ్యులు యర్రా శ్రీకాంత్,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు అఫ్రోజ్ సమీనా, విష్ణువర్ధన్, నందిపాటి మనోహర్, ఆర్.ప్రకాష్,నాయకులు ఖయ్యాం, గౌస్ పాషా, చిన్నా, జాన్‌పాషా, సత్తెనపల్లి రాము, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ సీఈని కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త,**
భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు ఓఅండ్ఎం ఉద్యోగుల సీనియారిటీ జాబితా ప్రకటించి ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ సీహెచ్ రమేష్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనిటి విభాగంలో పని చేస్తున్న 8 మంది జూనియర్ అసిస్టెంట్లను అకౌంట్స్, అడ్మిన్ విభాగంలోకి బదిలీ చేయాలని, బీటీపీఎస్‌లో పని చేస్తున్న ఉద్యోగులందరికి అలవెన్స్ మంజూరు



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే సాదిక్‌పాషా, కేఎన్‌వీ ప్రకాష్, రామ్మోహన్, సుధాకర్, శంషుద్దిన్, అనిల్, శ్రీను, కృష్ణ, రామలింగం, రాయ్‌సాబ్, రియాజ్ ఆలీ, సంతోష్, సందీప్, సంపత్, చెన్నారెడ్డి, దినేష్, సాజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ పోల్‌ను ఢీకొన్న కంకర ట్రాలీ

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**వైరా,అక్టోబర్26,ప్రభాతవార్త:**
వైరాలోని రింగు రోడ్డు సెంటర్‌లో వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి సెంట్రల్ పోల్‌ను కంకర ట్రాలీ ఢీకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఖమ్మం వైపు నుండి తల్లాడ వెళుతున్న కంకర ట్రాలీ వైరా రిజర్వాయర్ రోడ్డు నుండి ద్విచక్ర వాహనంపై అతివేగంగా రోడ్డుపైకి రావడంతో వాటిని తప్పించబోయి రింగు రోడ్డులో ఉన్న



సెంట్రల్ పోల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏ ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మార్గమధ్యంలో వెళుతున్న ఖమ్మం సిపి విష్ణువారియర్ ప్రమాదం జరిగిన సంఘటన వద్ద ఆగి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. డీజిల్ రోడ్డుపై రావడంతో సిపి విష్ణువారియర్ ప్రమాదాన్ని గుర్తించి అధికారులను అప్రమత్తం చేయగా వైరా ఏసిపి రెహమాన్, సిఐ పి.సురేష్, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను క్లియర్ చేసి ప్రొక్లెయిన్‌తో వాహనాన్ని తొలగించారు.

## ఆటోల దొంగ అరెస్టు -మూడు ఆటోలు స్వాధీనం



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాచలం పోలీసు స్టేషన్ పరిధిలోని ఆటోలు దొంగతనం చేస్తున్న సర్పాక యేసు అనే దొంగను అరెస్టు చేసినట్లు పట్టణ సీ.ఐ నాగరాజురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతని వద్ద నుండి మూడు ఆటోలను రికవరీ చేయడం జరిగిందని, దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలియజేశారు. దొంగను పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన పోలీసు సిబ్బందిని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అభినందించారు.

## మహిళ అదృశ్యం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కే.దుమ్ముగూడెం గ్రామానికి చెందిన గద్దల మానస అదృష్యమైనట్లు మానస తండ్రి పొడుతూరు శ్రీను స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. తన కూతురు మానసను ఐదు సంవత్సరాల క్రితం కే.దుమ్ముగూడెం గ్రామానికి చెందిన గద్దల శ్రీకాంత్‌తో వివాహం చేశామని, వారికి ఇద్దరి సంతానం ఉన్నారని, ఇటీవల మానస ప్రవర్తన సరిగా లేదని అల్లుడు శ్రీకాంత్ తనతో చెప్పగా మంచి మాటలు చెప్పమని చెప్పడంతో మానసను ఈ నెల 22వ తేదీన తన అల్లుడి వద్ద నుండి ఇంటికి తీసుకుని వచ్చామని, 22వ తేదీ అర్ధరాత్రి అందరూ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మానస ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్ళిపోయినట్లు గుర్తించామని, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బంధువుల ఇంట్లో వెతకసాగగా ఎక్కడ ఆచూకీ లభ్యంకాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం చెరువులు, కుంటలు, కాలువల ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వీరబాబు, బాబు, జమాల్, వెంకట్‌లు పాల్గొని దాదాపు 600 లీటర్ల సారాయిపానకం ధ్వంసం చేశారు. అదేవిధంగా 5 డ్రంబులు, సారాయి సామాగ్రిని ధ్వంసం చేశారు. సీ.ఐ రహిమున్నీసా భేగం మాట్లాడుతూ .. ప్రజలు ఎవరు గుడుంబా సేవించవద్దని, ఇట్టి గుడుంబా హానికర పదార్థాలతో తయారు చేస్తున్నారని, ఇది సేవిస్తే కళ్ళు పోవడమే కాక ఒంట్లో అవయవాలు అన్ని చేడిపోతాయని ఆమె తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేస్తూ, అమ్ముతూ పట్టుబడితే కఠినంగా చట్టపరమైన



చర్యలు తీసుకోబడతాయని, బైండోవర్ కేసులు నమోదు చేసి వారిపై పీడీయాక్ట్ కేసులు సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## వీయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్



**పెనుబల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
వీ.యం. బంజర్ పోలీస్‌స్టేషన్‌ను ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు యస్. వారియర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ, పోలీస్‌ల పనితీరు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల అంశాలపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత శాఖలతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా విధి నిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంపై 5ఎస్ ఇంప్లిమెంట్‌పై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచించారు.

## గుండెపోటుతో అయ్యప్ప మాలధారుడు మృతి

**పెనుబల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



గుండెపోటుతో అయ్యప్ప మాల ధరించిన వ్యక్తి మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ములకలపల్లి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారుడు పాంద్ర నరేష్ (34) బుధవారం అరటికాయల వ్యాపారం నిమిత్తం తిరువూరుకు వెళ్ళే క్రమంలో గుండెపోటుకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో నరేష్ మృతిచెందాడు.

## తల్లాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎసిపి



**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 26**
వైరా ఎసిపి ఎం ఎ రహమాన్ తల్లాడ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీహరిహర క్షేత్రంలో 500ల మంది మాలధారణ

### -2000ల మందికి మహాఅన్నదానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీహరిహర క్షేత్రంలో బుధవారం 500ల మంది అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ చేశారని భద్రాద్రి హరిహర క్షేత్ర కమిటీ సభ్యులు తెలియజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 2000ల మంది అయ్యప్ప స్వాములు, భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు తెలియజేశారు.

## ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

### -తహసిల్దార్ భగవాన్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలో గల పలు గ్రామాల్లో స్వయంగా తహసిల్దార్ భగవాన్‌రెడ్డి తిరుగుతూ ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్ లింక్ చేయకపోతే మీ విలువైన ఓటు కోల్పోవడమేకాక జనాభా లెక్కలలో మీ పేర్లు నమోదు కావని, రేషన్ బియ్యం, పలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కారని, కావున ఆధార్ లింక్ చేయించుకోని వారు తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలని తెలిపారు. తహసిల్దార్ వెంట ఆర్ అక్బర్, విఆర్ఏలు ముత్యం, శ్రీను, నాగేశ్వరరావులు ఉన్నారు.

## ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామరావు పేర్కొన్నారు. బూర్గం పహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో గల ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బుధవారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామారావు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు లలో ప్రయాణం సురక్షితమని గ్రామగ్రామాలకు సేవలు విస్తరిస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పలువురు ప్రయాణికులు స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, భద్రాచలం ఆర్టీసీ డిపో సీఐ స్వామి, ఎస్ఎం నెహ్రూ, డీఐ రామయ్య, ఆపరేషన్ విభాగం వెంకన్న కోటేశ్వరరావు, రామకొండారెడ్డి పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేలా రవికుమార్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డిల చేతులమీదుగా రాహుల్‌గాంధీ జోడో పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. దేశ సమైఖ్యత కోసమే రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్నారని, దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలపై రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారు. ధరణి పోర్టల్ తంటాను తెంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. బీజేపీ పాలనలో దేశంలో పెరుగుతన్న రాజకీయ ఆర్థిక అసమానతలు తొలగించడం కోసమే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాస్‌గౌడ్, పులిగుండాల సర్పంచ్ సోడే చలిపతి, సరెళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ.బీ పేషెంట్‌లకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం, జిల్లా డీబీ కంట్రోల్ అధికారుల ఆధ్వర్యంలో టీబీ పేషెంట్‌లకు న్యూట్రిషన్ కిట్లను రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.ఎల్.కాంతారావు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో బుధవారం జరిగింది. దుమ్ముగూడెం, పర్ణశాల, నర్సాపురం పీహెచ్‌సీల పరిధిలోని 57 మంది టీబీ మందులు వాడుతున్న రోగులకు దుమ్ముగూడెం పీహెచ్‌సీలో జరిగిన కార్యక్రమంలో జిల్లా టీబీ కో.ఆర్డినేటర్ సోమయ్య రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు రాజారెడ్డి, డా.భానుప్రసాద్, వై.సూర్యనారాయణ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టీబీ పేషెంట్లుకు న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు ప్రధానమంత్రి టీబీ ముఖ్యభారత్ అభియాన్ న్యూట్రిషనల్ సపోర్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఈ వస్తువులు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ సిబ్బంది, హెచ్.ఎస్.సాగర్, హెల్త్‌అసిస్టెంట్ ధర్మయ్య, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### -సీపీఐ (ఎం.ఎల్)ప్రజాపంద ఆధ్వర్యంలో

### పోడు రైతుల భారీ ప్రదర్శన

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలో సీపీఐ (ఎం.ఎల్)ప్రజాపంద ఆధ్వర్యంలో రామాంజాపురం సుందరయ్యకాలనీ గిరిజనులు వారి భూములపై ఫారెస్టు అధికారులు కేసులు నమోదు చేసిన పోడు భూమిని తిరిగి రైతులకు అప్పగించాలని, 2007 కేసులు గిరిజనులపై పెట్టడం సరికాదని సీపీఐ(ఎం.ఎల్) నాయకులు డిమాండ్ చేశారు మండలంలో ఆపిన పోడు సర్వేను పునఃప్రారంభించాలని, సర్వేలో జరుగుతున్న అవకతవలకను సరిచేయాలని, అర్హత కలిగిన వారందరికి హక్కుపత్రాలు ఇవ్వాలని, గిరిజనులకు చేసిన పోలీసుల దాడులు విరమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ .. పాలకులు పూటకో మాట చెప్పికాళం వెళ్ళదీస్తున్నారని అన్నారు. గిరిజనులకు న్యాయం జరిగేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం గిరిజన రైతులు చర్లలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తహసిల్దార్ ఆఫీస్‌కు చేరుకోగా తహసిల్దార్‌తో పాటు సిబ్బంది కూడా లేకపోవడం వలన ఆగ్రహం వ్యక్త చేశారు. అక్కడి నుండి ప్రదర్శనగా అటవీశాఖ రేంజర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లంకా వెంకట్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




గిరిజన ఆశ్రమ పాఠశాలలో హస్టల్ డైలీవేజ్ ఔట్‌సోర్సింగ్ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. భద్రాచలంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు హీరాలాల్ అధ్యక్షతన జరిగిన యూనియన్ రెండవ జిల్లా మహాజభలో ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం డైలీవేజ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, లేదంటే మార్చి నెలలో 10వ తరగతి పరీక్షల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన 16 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని మహాసభ పిలుపునిచ్చింది. భద్రాచలంలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, అలాగే నవంబర్ మొదటి వారంలో డైలీవేజ్ వర్కర్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కౌసల్య జెండాను ఊపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, డైలీవేజ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈసం పద్మ, జలంధర్, కాక సమ్మక్క, పాయం ముత్తయ్య, జయ, తిరుపతమ్మ, సమ్మక్క, రాములమ్మ, లక్ష్మీ, పాపారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 'భారత్ జోడో యాత్ర గోడ పత్రికలు ఆవిష్కరణ'

మధిర, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

దేశ సమైక్యత సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు బావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో పాదయాత్ర తెలంగాణలో ప్రవేశించిందని, దీనిని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు మిర్యాల రమణగుప్తా బుధవారం పిలుపునిచ్చారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... 3రోజుల విరామం అనంతరం గురువారం నుండి



తిరిగి రాహుల్ యాత్ర ప్రారంభమౌతున్నదన్నారు. ఈ నెల 30వ తేదీన రాహుల్ యాత్ర హైదరాబాద్‌కు చేరుకుంటుందని అదే రోజు అరంఘార్ మీదుగా పాతబస్తీ, చార్మినార్, గాంధీభవన్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించనున్నారన్నారు. మధరి శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో మధిర పట్టణంలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాహుల్‌గాంధీ జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్‌కుమార్, పట్టణ మైనార్టీ సెల్ అద్యక్షుడు షేక్ జహంగీర్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు మాగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణే ఎఫర్ట్ సంస్థ లక్ష్యం



బోనకల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

బాలల పరిరక్షణే ఎఫర్ట్ సంస్థ లక్ష్యమని ఆ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ ముత్తారపు కరుణ బుధవారం తెలిపారు. రామాపురం గ్రామంలో చైల్డ్ అండ్ యు సంసనద సహకారంతో బాలల పరిరక్షణ వారి అభివృదినద ఏలా సాధ్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బాలల హక్కుల కొరకు బాలల వికాసం వారి అభివృదినద కోసం ఈ సంస్థ పని చేస్తుందని , గ్రామాల్లో బడి ఈడు పిల్లలను బాల కార్మికులను బాల్య వివాహాలకు గురయ్యే బాలలను సర్వే చేస్తామన్నారు. బాల కార్మికులను మరల విద్య వైపు ప్రోత్సహించే విధంగా బాల్య వివాహాలను నిర్మూలించే విధంగా ఈ సంసనద పనిచేస్తుందన్నారు. బాలల యొక్క అభివృద్ధి కొరకు గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మండలంలోని 5గ్రామాలలో యాక్టీవీటి లెర్నింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసి ఆ సెంటర్ ఒక ఇన్‌చార్జీని నియమించి బాలల జీవన నైపుణ్యాలు అభివృద్ధి పరిచే విధంగా ఆ సెంటర్లలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. బాలల పరిరక్షణ కమిటీలో సర్పంచ్ అద్యక్షులు అంగన్వాడీ టీచర్ కన్వీనర్‌గా ఉంటారని వీరితో పాటు 20మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొడపు వేణ/, ఉప సర్పంచ్ కొమ్మినేని నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి సౌమ్య, ప్రధానోపాధ్యాయులు కేశవరావు, గ్రామదీపిక ఇస్రం ఉమా, అంగన్వాడీ టీచర్ తెలూరి నాగమణి, గ్రామస్తులు గుడిపూడి వెంకటేశ్వరరావు, గుడిపూడి శ్రీనివాసరావు, బంధం ఉప్పలయ్య, ఆశా కార్యకర్త రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు సమర్దవంతంగా పనిచేయాలి

ఎర్రుపాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :



మీ సేవ సెంటర్లు సమర్దవంతంగా పనిచేయాలని ఆర్డీవో రవీంద్రనాథ్ బుధ వారం తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన అనంతరం మీ సేవలు పొరపాట్లు దొర్లకుండా స్లాట్లు బుక్ చేయాలని పాస్ పుస్తకాలు లేనిదే స్లాట్లు బుక్ చేయవద్దని అన్నారు. ఈ నెల 4వ తేదీన మీ సేవ ద్వారా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఎర్రమల కోటారెడ్డి భూమి సరేవ్వ నెంబర్ 62 నుండి వారసత్వంగా నిర్మల లక్ష్మమ్మకు సాంకేతిక సమస్యతో వేరే వారికి వెళ్ళడంతో కలెకవ్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడంతో లక్ష్మమ్మకు ఇటీవల సాంకేతిక సమస్యతో ఎక్కిన భూమిని వెంటనే అదే గ్రామానికి చెందిన ఎర్రమల కోటారెడ్డికి ఎక్కించాలని తహాశీల్దార్ తిరుమలాచారికి ఆదేశాలు జారీ చేయడంతో మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసి వారి భూమి వారికి అప్పగించేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు.

## పలు చెరువులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ

ఎర్రుపాలెం,అక్టోబర్ 26, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలంలో ఉన్న పలు చెరువులకు పిషరీష్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో ఉచిత చేపపిల్లలను పంపిణీ చేశారు. మండలంలో అన్ని 17 పంచాయితీ 22 చెరువులకి మండల ఆఫీస్‌లో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో, ఎమ్మార్వోల ఆద్వర్యంలో ఉచితంగా 6,59,850 చేప పిల్లల ఫ్యాకెట్స్ (కట్ల రోహు, బంగారు తీగ రకాలు) అందచేశారు. మత్స్య శాఖ నుంచి ఫీల్డ్ స్టాప్ బెనర్జీ, మురళి, గ్రీష్మ, లఘుపతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు బుధవారం పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 9మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నర్సిం హారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అనుమోలు వెంకటకృ ష్ణారావు, యన్నం పిచ్చిరెడ్డి, సర్పంచ్ మారబత్తుల మోహన్‌రావు, మండల మైనార్టీ అద్యక్షులు షేక్ జానీభాష, టౌన్ కాంగ్రెస్ అద్యక్షులు షేక్ ఇస్మాయిల్, ఎస్సీ సెల్ అద్యక్షులు దేవరకొండ శ్రీనివాస్‌రావు, నాయకులు కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, నంద్రు జనార్దన్, పిల్లిబోసు బాబు, దేవరకొండ ఏడుకొండలు, దేశపోగు రోశయ్య, యన్నం వెంకటేశ్వర్‌రెడ్డి, పి రామారావు, కోట కృష్ణయ్య, వడ్లకుంట బాబు, కోట వెంకయ్య, పాముల లక్ష్మణరావు, గుజర్లపూడి రామారావు పాల్గొన్నారు.

## జీసీసీ అమ్మకందారుల వివరాలు ప్రత్యేకయాప్ ద్వారా నమోదు చేయాలి



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సహకార సంస్థ నిత్యవసర వస్తువుల విక్రయ శాలయందు అమ్మకం దారుల వివరములు తప్పనిసరిగా ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయాలని, గిరిజన సహకార సంస్థ జిఎం సీతారామ నాయక్ సేల్స్‌మేన్‌లకు సూచించారు. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిసిసి ఆధ్వర్యంలో నడపబడుతున్న డిఆర్ డిపోల మేనేజర్లు సూపర్వైజర్లు సేల్స్‌మెన్స్‌లతో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. అంతకుముందు పిఓగౌతమ్ పొట్రుతో తన ఛాంబర్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిసిసి ఆధ్వర్యంలో నడపబడుతున్న డిఆర్డిపోల గురించి చర్చించిన అనంతరం డిఆర్ డిపోలలో అమ్మకం, కొనుగోలుకు సంబంధించిన ప్రతిదీ నమోదు చేయడానికి ప్రత్యేక యాప్‌ను ప్రవేశ పెట్టమని ఆయన తెలుపుతూ శిక్షణ శిబిరంలో పాల్గొన్న మేనేజర్లకు సూపర్వైజర్లకు సేల్స్‌మేన్‌లకు జీసిసి ద్వారా నిత్యవసర వస్తువుల విక్రయ శాలల యందు నిత్యవసర వస్తువుల అమ్మకాలు, సంతలో కొనుగోలు చేయు అటవీ ఉత్పత్తులు వివరములు నమోదు చేయుటకు జీసీసీ వారి ద్వారా ప్రత్యేక యాప్ తయారు తయారు చేశామని, దాని వలన కొనుగోలు, అమ్మకాలు పారదర్శకంగా జరిగే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం గిరిజన సహకార సంస్థలలో పనిచేయుచున్న సిబ్బంది చాలా అనుభవం ఉన్నవారని ఏపని చేసినా తప్పులు జరగకుండా చూడవలసిన బాధ్యత మీపైన ఉందని అందుకు సంబంధిత సేల్స్‌మేన్లు డిఆర్ డిపోలకు వచ్చే గిరిజనుల పట్ల మర్యాదగా ఉంటూ సమయానుకూలంగా డిఆర్ డిపోలు తెరిచి వారికి కావాల్సిన సామానులు అందజేసి అలాగే అడవులలో లభించే అటవీ ఉత్పత్తులను డిఆర్డిపోలకు అందించడానికి వచ్చే గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించి వారికి గిట్టుబాటు అయ్యే విధంగా ప్రతిదీ యాప్‌లో నమోద్ చేయాలని ఆయన అన్నారు. అనంతరం యాప్ ఏ విధంగా వినియోగించాలో అమ్మకం, కొనుగోలు వివరములు వస్తువులు సేకరణ కొనుగోలు దారుల వారిగా ఏవిధంగా నమోదు చేయాలో సంబంధిత యాప్ సిబ్బంది పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎంజిసిసి కుంజ వాణి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిసిసి డిఆర్ డిపో మేనేజర్లు సూపర్వైజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మధిర ఆర్టీసి డిపో నుండి పంచారామాలకు బస్సులు

మధిర, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాగే ఏడాది కూడా పంచారామాల దర్శనానికి గాను ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ దేవదానం బుధవారం తెలిపారు. పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటల దర్శనం కొరకు ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు మధిర డిపో వద్ద నుండి ప్రత్యేకంగా ఎక్స్‌ప్రెస్ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మధిర నుండి ఆదివారం రాత్రి 9గంటలకు బస్సు బయలుదేరి పంచారామాల దర్శనం చేసుకొని తిరిగి మంగళవారం ఉదయం 6గంటలకు మధిరకు చేరుకుంటుంది. ఈ ప్రయాణం కొరకు పెద్దలకు ఒక్కరిరి రూ. 12వందలు, పిల్లలకు ఒక్కరికి రూ. 610లు చార్జి చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు టోల్ గేట్ చార్జీలు అదనంగా ఉంటాయని, అదే విధంగా కనీసం 40మంది భక్తుల కోరిక మేరకు అన్నవరం, శ్రీశైలం, వేములవాడ, శబరిమలకు కూడా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరుగతుందని అన్నారు. ప్రయాణీకులు, భక్తులు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు. ఇతర వివరాలకు డిపో ట్రాఫిక్ ఇన్సిపెక్టర్ డి హుస్సెన్ 7981951562, డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జీ టీసీఎన్ రెడ్డి 9949527898లను సంప్రదించాలని కోరారు.

## ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులకు కేటాయించాలి



మధిర, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు ఇప్పించాలని సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కి వినతిపత్రం బుధవారం అందజేశారు. మధిరలో పర్యటించిన కలెక్టర్‌ను కలిసిన చిట్టిబాబు ఈ మేరకు గ్రామంలో నిర్వహించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అనేకం ఖాళీగా ఉన్నాయని, వీటిని అర్హులైన పేదలకు కేటీయించాలని కోరారు. ఆయన విన్నపాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్డీవో ఎంవి రవీంద్రనాథ్, డిప్యూటీ తహాశీల్దార్ కే రాజేష్‌ను క్షేత్రస్దాయిలో పరిశీలించి తక్షణమే కేటాయింపులు చేయాలని ఆదేశించారు.

## మునుగోడులో ఎమ్మెల్సీ మధు విస్తృత ప్రచారం

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :



మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తాత మధు ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలోని కొంపల్లి గ్రామంలో తాత మధు గౌడ కులస్తులతో కలిసి వారితో మాట్లాడుతూ.... వారికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో అండగా ఉంటుందని ప్రభుత్వం గీత కాఇర్మకులకు ఫించన్లు మంజూరు చేసిందని రైతుబంధ/ రైతు భీమాతో పాటు ప్రమాద భీమా కల్పిస్తుందని ప్రతి ఒక్కరు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట జిల్లా టీఆర్ఎస్ నాయకులు బానోత్ హరిసింగ్, వైరా పసుపులేటి మోహన్‌రావు, తిరుమలాయపాలెం పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు గ్రామ శాఖ అద్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 26 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌ను టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లో ఉన్న సమస్యలను ప్రతి సెక్షన్‌కు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులకు ఉన్న అపోహలు, సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఏరియాజీఎం కార్యాలయాలను సత్తుపల్లిలో ఏర్పాటు చేస్తున్నారని, కొత్తగూడెం ఏరియా పరిస్థితి ఏంటని ఉద్యోగులు ఆయనరను అడిగారు. ఏరియాలో వచ్చే నెలలో జీఎం కార్యాలయాన్ని రెస్క్యూ స్టేషన్ ఆవరణలో భూమిపూజ చేసి ఆరంభించే విధంగా చూస్తున్నారరని, ఏరియా జీఎం జక్కం రమేష్ చొరవతో కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం నిర్మాణం వచ్చే నెలలో జరుగుతుందని అన్నారు. కార్మికులకు ఎక్కడికి పోకుండా ఇక్కడే ఉండే విధంగా రానున్న రోజుల్లో వీకే ఓసీ ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాస్‌రావు, కేవీ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, పీఆర్‌ఓసీ రెడ్డి, టీఆర్‌ఎస్ రాజు, రాజ్‌కుమార్, శివరాం, బాసాని కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 26 - (ప్రభాతవార్త):



అడ్డగోలుగా ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ పేద విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు దూరం చేస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయిన విజయకుమార్, ఎస్‌కే నాగుల్‌మీరా ఆరోపించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేసిన అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.2700 కోట్లు బకాయిలు చెల్లించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ప్రభుత్వం తీరుతో కళాశాలల యాజమాన్యాలు పేద విద్యార్థులను బయటకు గెంటివేసే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం జీవో 37ను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో నిరసన చేస్తామన్నారు. అజీజ్, ఖయ్యూం, క్రాంతికుమార్, బరిగెల భూపేష్, రూపేష్‌లు పాల్గొన్నారు.

## ఓటు విలువ గురించి వివరించిన గోనె రాంబాబు

సారపాక, (ప్రభాతవార్త) ::

పాలకులను ఎన్నుకునే హక్కు మనకే ఉందని, ఆ హక్కు ఓటు ద్వారానే వస్తుందని, కాబట్టి ఈ ప్రజాస్వామిక దేశంలో ఓటు వజ్రాయుధం అని, ఓటు విలువను గుర్తించి ఓటు ఐడీకి ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు గోనె రాంబాబు అన్నారు. బుధవారం సారపాక తాళ్ళగొమ్మూరు పురవీధుల్లో ప్రచారం చేస్తున్న ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. నేను దివ్యాంగుడిని అయినప్పటికి ఓ సామాజిక బాధ్యతగా ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కడు తెలుసుకోవాలని, అడగగానే ఇలా ప్రచారం చేయుటకు అవకాశం కల్పించిన బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఆధార్ అనుసందానం చేసుకోవాలని అన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముమ్మరంగా ఏర్పాట్లు

కొత్తగూడెం/కొత్తగూడెం స్పోర్ట్స్, (ప్రభాతవార్త):

తెలంగాణ ఏడవ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల వాలీబాల్ క్రీడా పోటీల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 28వ తేదీన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా 28, 29, 30, 31 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో నాలుగు రోజుల పాటు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. దీనికి పూర్తిస్థాయిలో పొంగులేటి సహాయ సహకారాలతో తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫన తెలంగాణ స్టేట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 28వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అన్ని జిల్లాల క్రీడాకారులతో కొత్తగూడెంలో ఉన్న



నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు జిల్లా ప్రజలందరి సహకారంతో క్రీడాకారులు అభిమానులు వారందరూ ఆ రోజు ర్యాలీగా పాత డిపో రనుంచి గ్రౌండ్ వరకు వస్తారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రౌండ్ క్రీడా పతాకం ఎగురవేసిన తరువాత పోటీలను ప్రారంభి ంచి ప్రసంగించనున్నారు. ఇందులో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లను జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోపాలరావు, నాగేంద్ర త్రివేది, జారె ఆదినారాయణ, ఆళ్ల మురళి, తూము చౌదరి, టీబీజీకేఎస్ నాయకులు సోమిరెడ్డి, ఎండీ రజాక్, తాండ్ర నాగబాబు, వాలీబాల్ అసోసియేషన్ నుంచి ఉస్మాన్ ఆలీ, అక్బర్ ఆలీ, కాంతారావు, చందర్, పాస్‌నెట్, కుమార్‌లు పాల్గొన్నారు.

## సత్యనారాయణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

జూలూరుపాడు, అక్టోబర్ 26 - (ప్రభాతవార్త):



జూలూరుపాడు మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు చారుగుండ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జూలూరుపాడు సీఐని కలిసి ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంటరిగా చూసి అద్దుపడి కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చడం ఏంటని, పాపకక్షలను మనస్సులో పెట్టుకొని ప్రాణం తీసేంత పగ పెంచుకున్నారని, అలాంటి వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పెండ్యాల రాము, భానుప్రకాష్, పూర్ణచంద్రరావు, మహాంకాళి కృష్ణ, రాజశేఖర్, గోపాలరావు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, మహేష్, గురునాథం, రామారావు, జశ్వంత్‌లు పాల్గొన్నారు.

## అంటువ్యాధి ప్రబలకుండా పశువులకు వ్యాక్సిన్ వేయించాలి: కొత్వాల

పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 - (ప్రభాతవార్త):

పాల్వంచ మండలంలోని అన్ని ప్రాంతాల్లో పశువులకు ప్రబలిన లుంపిస్కిన్ వ్యాధి నివారించేందుకు స్పెషల్ డ్రైవ్‌తో వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జగన్నాథపురం, కేశవాపురం గ్రామాల్లో పశువుల వ్యాధి గురించి కొత్వాల ఇటీవల పర్యటించిన నేపధ్యంలో బుధవారం పశువర్ధక వైద్య శాఖ అధికారులు ఏడీఏ డాక్టర్ సత్యప్రకాష్, వెటర్నరీ డాక్టర్ రవీందర్, సిబ్బందితో పాటు కొత్వాల విస్తృతంగా పర్యటించారు. పశువులకు సిబ్బంది ఇంటింటికీ తిరిగి ముందస్తు వ్యాక్సిన్లు వేశారు. మాజీ జెడ్పీటీసీ మాలోత్ నందా నాయక్, బానోత్ బాలాజీ, కొండం పుల్లయ్య, గంధం వెంగళరావు, నరసింహారావు, రావుల చలపతిరావు, గంధం నరేష్, కొంపల్లి వెంకన్న, పశువర్ధక సిబ్బంది, జేఈవో భాస్కర్, రమణారావు, మాన్‌సింగ్, అత్కర్, పాషా, రాము పాల్గొన్నారు.



## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 - (ప్రభాతవార్త):

పొట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. మతాలు, ప్రాంతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే నినాదంతో దేశ ఐక్యత కోసం ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత జోడో యాత్రకుఈ మండలం నుంచి పొట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గట్టాయిగూడెంలో జరిగిన సమావేశంలో ఈ నెల 31వ తేదీన హైదరాబాద్‌లో జరిగే పాదయాత్రకు అందరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధు, జర్పుల హనుమంతు, గిరి, ప్రసాద్, భావ్‌సింగ్, వంశీ, కిషన్, శ్రీకాంత్, రమేష్, ప్రవీణ్, నాని పాల్గొన్నారు.



# ఉపాధిహామీ అక్రమాలు వెలికితీయాలి : నరాటి

ములకలపల్లి, అక్టోబర్ 26 (ప్రభాతవార్త :

సోషల్ ఆడిట్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బైటపడని లక్షల అవినీతి ఓపెన్‌ఫోరం రోజు కూడా పంచాయతీలో గ్రామసభలు ఎలా నిర్వహించారు, ప్రజాప్రతినిధులు రీఆడిట్ పెట్టమని ఫిర్యాదు చేసినా కలెక్టర్ ఎందుకు స్పందించలేదని, లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినా ఉన్నతాధికారులు స్పందన ఎందుకు లేదని, కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు అక్రమాల్లో వాటాలు పొందడం వల్లే స్పందన కరువైందని, ఓపెన్‌ఫోరంలో ఉపాధి పనుల అవినీతిపై రూ.13లక్షలు వెలికితీసినా మూడు లక్షలుగా ధృవీకరించడం ఏమిటని ఉపాధిహామీ కార్మిక




సంఘం అధ్యక్షుడు నరాటి ప్రసాద్ ఆరోపించారు. ములకలపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ కింద కూలీలకు చెందాల్సిన రూ.23కోట్ల పనుల్లో లక్షల రూపాయలు అవినీతి చేసి ఈజీఎస్ అధికారులు పందికొక్కుల్లా దిగమింగారని ఆరోపించారు. తూతూమంత్రంగా ఆడిట్ చేసి 100శాతం కూలీలను కలవకుండా కేవలం 40శాతం మందిని మాత్రమే విచారణ చేపట్టారని, 20 గ్రామపంచాయతీలో ప్రజాప్రతినిధులు చొరవతో 10లక్షల అవినీతి బైటకు వచ్చిందనితెలిపారు. సత్వరమే ఉపాధిపనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి కూలీలకు న్యాయం చేయాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.యూసఫ్, ఎంపీటీసీ కొర్రి వీరభద్రం, ఎస్‌కె.జబ్బార్, సాయి, వీరు, వెంకటరమణ, రజని, రాములమ్మ పాల్గొన్నారు.

# సకాలంలో సీఎస్ఆర్ పనులను పూర్తి చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ బలరాం**

*కొత్తగూడెం, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:* సీఎస్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని డైరెక్టర్ బలరాం అన్నారు. హైదరాబాద్ సింగరేని భవన్ నుంచి బుధవారం అన్ని ఏరియాల జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగం, కేటాయింపులు, ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ కీలక పాత్ర పోషించాలని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద విడుదల చేయబడిన ఫండ్ పూర్తిగా వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని, ఒక ప్రాజెక్టు గ్రౌండ్ చేసిన తరువాత 2 సంవత్సరాల్లో పూర్తి చేసి బిల్లుల యుటిలైజేషన్ సర్టిఫికెట్ కార్పోరేట్ సీఎస్ఆర్



డిపార్ట్‌మెంట్‌లో తప్పకుండా పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జీఎం పర్సనల్ సీఎస్ఆర్ కుమార్‌రెడ్డి, జీఎం సివిల్ రమేష్‌బాబు, కంపెనీ సెక్రటరీ సునీత, ఏజీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు, డీజీఎం ఫైనాన్స్ లాలిబాబు తదితరులు పాల్గొన్నారు.




## కార్తీకమాసం ప్రత్యేక పూజలు ప్రారంభం

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:*



కార్తీక దీపం వెలిగిస్తున్న కొల్లు పద్మ

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో కార్తీకమాసం మొదటిరోజు పూజా కార్యక్రమాలు ఘనంగ ఆప్రారంభమయ్యాయి. తెల్లవారు జామున లేచి ఇల్లు వాకిలి శుభ్రం చేసుకొని ఇంటిముందు తులసమ్మ తల్లికి పసుపు కుంకుమ పూలతో పూజ చేసి చీకటి ఉన్నప్పుడే ఉసిరికాయలతో దీపం వెలిగించి శివాలయాల్లో పూజలు జరిపించి అందరూ బాగుండాలని కోరారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:*



ప్రస్తుతం చలికాలం ప్రారంభమైనందున పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలచే అక్షరాభ్యాసం అన్నప్రాసన్న లాంటి కార్యక్రమాలను కౌన్సిలర్ రాజకుమారి అధ్యక్షత వహించారు. పిల్లలకు విద్య నేర్పే విధానం మెరుగ్గా ఉండాలని, వారి ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలని, ప్రతీ ఒక్కరూ పిల్లల ఉన్నత భవిష్యత్తుకై పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, శివకుమారి, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:* మండలంలోని ఉల్వనూరులో పీహెచ్‌సీ పరిధిలో మల్లారం గ్రామంలోని గొత్తికోయగుంపులో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రూరల్ పోలీసులు, ఉల్వనూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది కలిసి సంయుక్తంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం దుప్పట్లు, దోమతెఓరలు, పుస్తకాలు, పలకలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ నాగరాజు, ఎస్సై శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్, సీహెచ్ సురేష్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆశా వర్కర్ పుల్లమ్మ పాల్గొన్నారు.



## మాయాబజార్ పాఠశాలను సందర్శించిన ఎంపీపీ

*చుంచుపల్లి, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:*



మండలంలోని ధన్‌బాద్ పంచాయతీ పరిధిలోని మాయాబజార్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ బాదావత్ శాంతి పరిశీలి ంచారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మద్యాహ్న భోజ నాన్ని తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీడీవో రమేష్, ఏఈ నాగేందర్, స్కూల్ టీచర్ బాచి, చిన్ని, వార్డు మెంబర్ రమేష్‌లు పాల్గొన్నారు.

# అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసుల బైక్ ర్యాలీ



*కొత్తగూడెం, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:* పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్కు వరకు చేపట్టిన బైక్ ర్యాలీని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు జెండా ఊపి ప్రారంభించారు. సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, చాతకొండ ఆరవ బెటాలియన్ అడిషనల్ కమాం డెంట్ ఎస్.శ్రీనివాసరావులతో కలిసి ఆయన ఈ ర్యాలీని ప్రారంభించి మాటాల్డఆరు. పోస్టాఫీస్ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్, సూపర్‌బజార్, మొర్రేడుబ్రిడ్జి, లక్ష్మీదేవిపల్లి మీదుగా సెంట్రల్ పార్కు వరకు కొనసాగింది. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. మెరుగైన సమాజం కోసం పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించడం కోసం ప్రతీ పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## ఎన్‌సీడీ కిట్లు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని కాపాడాలని లక్ష్యంతో ఉచితంగా బీపీ,షుగర్ మాత్రలతో ఉన్న కిట్టుని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ పరిధజలో ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేశారు. సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, కో ఆప్షన్ సభ్యుడు తుమ్మలపల్లి వెంకటయ్య, ఏఎన్‌ఎం శాంతిప్రియ, ఆశా వర్కర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, అంజలి, గ్రామ పెద్దలు తేలిక పుల్లయ్యలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌కై దరఖాస్తులు ఆహ్వానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* బూర్గంపహాడ్ మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అతిధిఉపాధ్యాయులకై ధరఖాస్తులు కోరడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ చిన్యా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకోవడానికి వచ్చే అభ్యర్ధులు 10వ తరగతి నుండి పీజీ వరకు తమ మెమోలు, గెజిటెడ్ అటెంస్టెడ్ చేసిన రెండు కాపీలను తీసుకుని ఈ నెల 30వ తేదీ సాయంత్రం 3 గంటలలోపు కళాశాలకు తీసుకుని రావాలని తెలియజేశారు.

## సారపాక - పాండురంగాపురం రైల్వేలైన్‌ని ఏర్పాటు చేయాలి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 26 - ప్రభాతవార్త:* సారపాక - పాండు రంగాపురం మధ్యలోఉ న్న రైల్వేలైన్‌ని తక్షణం ఏర్పాటు చేయాలని సిటిజన్ వెల్ఫేర్ కమిటీ, కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ కొదమసింహం పాండురంగా చార్యులు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీఆర్‌వో అశోకచక్రవర్తిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. కేవలం 15.5 కిలోమీటర్లు ఉన్న రైల్వేలైన్ అప్పటి రైల్వే శాఖా మంత్రి దివంగత బంగారు లక్ష్మణ్ సర్వే జరిపి రూ.47.5 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, దురదృష్టం ఏంటంటే అటవీశాఖ క్లియరెన్స్ రాలేదని, అందువల్లనే బడ్జెట్ మంజూరు కాలేదని, వెంటనే ఆ పనులను పూర్తి చేసి నిర్మాణం చేపట్టాలన్నారు.

# టీబీ రహిత జిల్లాగా తయారు చేయాలి : కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 26 – ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను టీబీ రహిత జిల్లాగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం ఐఎంఏ హాల్‌లో సాథి స్వచ్ఛంద సంస్థ 0–18 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులు టీబీ వ్యాధిన పడకుండా చేపట్టాల్సిన చర్యలపై వైద్యులకు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీబీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం వల్ల చికిత్స సులభమవుతుందని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రధానమైనవి, ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం టీ



హబ్ ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. టీహబ్‌లో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తెచ్చామని, అనుమానితులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సకాలంలో వైద్య సేవలు పొంది టీబీ నుంచి రక్షణ పొందాలన్నారు. ముందు జాగ్రత్తలు ద్వారా వ్యాధి సంక్రమించకుండా ప్రాథమిక దశలోనే చికిత్సలు పొందాలని చెప్పారు. టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో ప్రధానంగా సిటీ స్క్యాన్ ఒకటని, వ్యాధి లక్షణాలున్న వ్యక్తులకు ప్రభుత్వ పరంగా కొత్తగూడెం, భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో సిటీ స్క్యాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి శిక్షణ, అవరగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ విజయ్‌కుమార్, ఎంజీఎం కళాశాల పిల్లల వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌కుమార్, ఉస్మానియా ఆస్పత్రి పిల్లల వైద్యనిపుణులు శ్రీనివాసరావు, వైద్యులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.



## మోడల్ అంగన్‌వాడీ సెంటర్లుగా తయారుచేయడానికి ప్రతిపాదనలు పంపాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ప్రస్తుతం నడపబడుతున్న అంగన్వాడి సెంటర్లలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే గాక మోడల్ అంగన్వాడి సెంటర్లుగా తయారు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో ఏజెన్సీ గ్రామాలలో నడపబడుతున్న అంగన్వాడి సెంటర్లలో ప్రస్తుతం 20 అంగన్వాడి సెంటర్లను మోడల అంగన్వాడి సెంటర్లుగా తయారు చేసి అన్ని సౌకర్యాలు కల్పించామని, కొన్ని జిపి పాఠశాలను కూడా మోడల్ స్కూల్స్‌గా తయారు చేశామని, మిగతా వాటిని త్వరితగతిన మోడల్ పాఠశాల, అంగన్వాడి సెంటర్లను తయారు చేయడానికి సంబంధిత గ్రామాలలోని సర్పంచులతో గ్రామసభ నిర్వహించి తీర్మానం తీసుకొని పనులు ప్రారంభించాలని ప్రతి అంగన్వాడి సెంటర్లో మైనర్ రిపేర్ స్టోరేజ్‌కి సంబంధించిన సామాన్లు ఆట వస్తువులు అన్ని సమకూర్చాలని ఆయన అన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో వాల్ పెయింటింగ్ తప్పనిసరి అవసరమైతే ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న అంగన్వాడి సెంటర్లను చేయాలని అవసరమైన చోట కొత్త అంగన్వాడి బిల్డింగ్ కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. కరెంటుకు సంబంధించిన పనులు ఏమైనా ఉంటే గ్రామ సర్పంచ్ ద్వారా తీర్మానం తీసుకొని అవసరమైన చోట పనులు చేయిస్తామని, ప్రతి హెల్త్ సెంటర్లో ఏమైనా మైనర్ రిపేర్‌లో ఉంటే సంబంధిత సర్పంచ్ ఎంపీఓ ద్వారా ప్రతిపాదనలు తీసుకొని తప్పనిసరిగా పనులు చేయిస్తామని ఆయన అన్నారు. అంగన్వాడి సెంటర్లో అద్దె భవనాలను కాకుండా పర్మనెంట్ బిల్డింగ్ మాత్రమే మోడల్ అంగన్వాడి సెంటర్‌గా తీర్చిదిద్దాలని దానికి సంబంధించిన ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో సేకరించి తనకు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, డిఈవో సోమశేఖర్ శర్మ, డిపిఓ రమాకాంత్, అడిషనల్ డిఆర్‌డిఓ సుబ్రహ్మణ్యం, డిడబ్ల్యు వరలక్ష్మి, ఏసిఎంఓ రమణయ్య, సంబంధిత ఐసిడిఎస్, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీకమాసం పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
కార్తీకమాసాన్ని పురస్కరించుకుని బుధవారం దుమ్ముగూడెం మండలం లోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని పర్ణశాల, దుమ్ముగూడెం, లక్ష్మీనగరం, నడికూడి తదితర దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**–చిన్నఅరుణాచలంలో**
మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలం క్షేత్రంలో కార్తీకమాసం సందర్బంగా రుద్ర హోమం, అరుణాచలం స్వామి నామ జప హోమం, స్వామివారికి గోదావరి జలాలతో విశేష అభిషేకాలు, ఆకాశ దీపం, దీపోత్సవం, తదితర కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా 30 రోజుల పాటు రుద్ర హోమం నిర్వహిస్తామని, భక్తులు అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకుని కరుణా కటాక్షాలు పొందా ల్సిందిగా శివనాగస్వామి విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టు సంఘ నిర్మాత రాంనారాయణ

**-సన్మాన సభలో సంఘం నాయకులు**

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టు సంఘం నిర్మాతల్లో రాంనారాయణ ప్రముఖులని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు పేర్కొన్నారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఐజేయు కేంద్ర కమిటీ సభ్యులు కట్టెకోల రాంనారాయణ 60వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ సంఘం జిల్లా, నగర కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ బుధవారం వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు రాంనారాయణను శాలువా, గజమాలతో ఘనంగా జర్నలిస్టు సంఘం నాయకులు సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు ఆవు శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్, సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకటరావు తదితరులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు సంఘాన్ని బలోపేతం చేయడంతో రాంనారాయణ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘ నిర్మాణం ఈ ప్రాంతంలో అనేక సవాళ్లను ఎదుర్కొందని వారు పేర్కొన్నారు. అటువంటి సందర్భంలో రాంనారాయణ తన నాయకత్వ సామర్థ్యాన్ని



ఉపయోగించి సంఘాన్ని ఐక్యంగా ఉంచటంతో పాటు ఉమ్మడి జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజెయు సంఘాన్ని తిరుగులేని శక్తిగా నిలిపారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యతో పాటు ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించుకునే విధంగా పోరాటాలు చేస్తామని నాయకులు రాంనారాయణకు మాట ఇచ్చారు. సన్మాన గ్రహీత రాంనారాయణ మాట్లాడుతూ తన 60 ఏండ్ల జీవితంలో తనను ఆదరించి, అభిమానించే ఆత్మీయ బంధువులను పెద్ద ఎత్తున పొందడమే తాను సంపాదించిన విలువైన సంపద అన్నారు. తాను ఇటీవల అనారోగ్యానికి గురైనప్పుడు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో సహా జర్నలిస్టు నాయకులు, జర్నలిస్టులు, ఇతర రాజకీయ నాయకులు చూపిన ఆదరణ, ప్రేమ ఎన్నటికి మరువలేనిదని అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా తనను దీవించిన ప్రతి ఒక్కరికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా కార్యదర్శి కనకం సైదులు, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉషోదయం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా నాయకులు యెగినాటి మాధవరావు, కోశాధికారి శివానంద, సామినేని మురారి, ఏలూరి వేణుగోపాల్, నామ పురుషోత్తం పాల్గొన్నారు.

## వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర జన్మదినోత్సవం

**స్తంభాద్రి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఏకైక కుమారుడు వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర పుట్టినరోజు వేడుకలు బుధవారం నిరాఢంబరంగా జరిగాయి. రవిచంద్ర అభిమానులు నిఖిల్



చంద్ర శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. నాన్నకు ప్రేమతో తండ్రి, తనయుడు పరస్పరం స్వీట్లు తిని ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం పలువురు పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర అభి మాని పాల్వంచ రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దుద్దుకూరి రాజా చౌదరి, జువ్వాల టింకు, జిల్లపల్లి ఉపేందర్ చౌదరి, సరిపాల ముఖేష్‌రెడ్డి, మేడా శివ చౌదరి, మిర్యాల విష్ణు, తులసి రాజా నాయుడు, ఉప్పు సత్యనా రాయణ, పులిపాటి దామోదర్, పసుపులేటి దేవేందర్ తదితరులు నిఖిల్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

## వేస్ట్ భూములపై సర్వ హక్కులు మావే

**-వాస్తవాలు గ్రహించండి న్యాయాన్ని గెలిపించండి**
**-కోర్టు తీర్పే శిరోదార్యం**
**-పురుషోత్తపట్నం రైతు సంఘం విన్నపం**

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి భూములపై గత కొన్ని రోజుల నుండి వివాదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో పురుషోత్తపట్నం రైతులు బుధవారం భద్రాచలంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కుందురి రామరెడ్డి మాట్లాడుతూ.. మేము సాగు చేసుకుంటున్న భూములు మా తాత ముత్తాతల నుండి వారసత్వంగా సంక్రమించినవని మూడు తరాల నుండి ఇక్కడే నివాసిస్తూ, ఈ భూములనే జీవనాదారంగా చేసుకొని వ్యవసాయంపై జీవిస్తున్నామని అన్నారు. అనేక సంవత్సరాలుగా



ఈ భూములలో బోర్లు వెయ్యడానికి గాని, విద్యుత్ సౌకర్యం కలిపించడానికి గాని, అనుమతులు రాకుండా దేవస్థాన అధికారులు అడ్డుపడుతూ త్రీవ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థాన అధికారులు పేర్కొన్న విధంగా ఆ భూములు దేవస్థానానికి సంబంధించినవి కావని తరతరాలుగా మా పూర్వీకుల నుండి సంక్రమించినవని, 1946లో మాజేటి రామచంద్రయ్య, రేపాక వెంకటరత్నం పేరుల మీద ఆ భూములు ఉన్నాయని, అతని వద్ద మా పూర్వీకులు కొనుగోలు చేసారని అన్నారు. దేవస్థానం అధికారులు ఈ భూములకు సంబంధించిన 12.5 ఎకారల భూమిని క్రిస్టియన్ మత సంస్థకు, 4.5 ఎకరాలు టోబాకో బోర్డుకు ఏ విధంగా కేటాయించారని ప్రశ్నించారు. అదే విధంగా మరొక రైతు గొగండి వెంకటరామ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు మత రంగు పూస్తున్నారని, భద్రాచలం దేవాలయం ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అవాస్థవాలను వాస్థవాలుగా చిత్రీకరించి ప్రచారం చేయటం విహెచ్‌పి నాయకులకు తగునా అని ప్రశ్నించారు. సమస్యలకు నిలయంగా ఉన్న పురుషోత్తపట్నం ప్రాంతాన్ని సందర్శించి వాస్థవ పరిస్థితులను తెలుసుకుని రైతుల యొక్క మనోబావాలను గుర్తించి మాట్లాడాలని అన్నారు. ఎటువంటి సంబంధంలేని వైఎస్ఆర్‌సిపీ పార్టీని, పార్టీ నాయకులను, శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను ఈ వివాదాల్లోకి లాగటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ భూములకు సంబంధించి వివాదాలన్ని కోర్టు ముందు ఉంచడం జరిగిందని దేవస్థాన అధికారులు కోర్టు తీర్పును అనుసరించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అదే పురుషోత్తపట్నం రైతులకు శిరోదార్యం అని చెప్పారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రైతులు బద్ధి ప్రసాద్, చేకూరి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆనంద్ తదిరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) సోమశేఖరశర్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క పాఠ్యపుస్తకాలకు పరిశీలించి విద్యార్థులను ఒక్కొక్కరిని బోర్డ్‌పై రాపిస్తూ వారికి గణితంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ .. విద్యార్థుల విద్యాపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు డీఈవో బృందం కో.ఆర్డినేటర్‌లు ఎన్.సతీష్, సైదులు, సీసీ సునీల్, పాఠశాల హెచ్.ఎం.జాన్సన్, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాల సాధనకు బాసటగా నిలుద్దాం

## -సైకిల్ ర్యాలీలో అడిషనల్ డిసిపి అడ్మిన్ డాక్టర్ శభరీష్

**ఖమ్మం,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ వారి ఆశయాల సాధనకు బాసటగా నిలవాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ డాక్టర్ శభరీష్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్స వాలను (ఫ్లాగ్‌డేను) పురస్కరించుకొని బుధవారం ఖమ్మం టౌన్ డివిజన్, రూరల్ డివిజన్,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని మయూరిసెంటర్ నుండి వైరా రోడ్డు, ఐటి హబ్, మమత రోడ్డు, లకారం ట్యాంక్‌బండ్ వరకు సాగిన ఈ ర్యాలీని



అడిషనల్ డిసిపి అడ్మిన్ ప్రారంభించారు. అడిషనల్ డిసిపి శభరీష్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వ కార్యక్రమాల సందర్భంగా బుధవారం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాఅండ్‌అర్డర్ సుభాష్‌చం ద్




దబోస్, అడిషనల్ డిసిపి ఏఆర్ కుమారస్వామి, టౌన్ ఏసీపీ ఆంజనేయులు, రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ఎస్‌బీ ఏసీపీ ప్రసన్నకుమార్,పోలీసు అధికారుతో పాటుగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఔత్సాహికులను స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది అమరవీరులకు జోహార్లు అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.




## టీడీపీ నేతలకు సత్కారం

**ఖమ్మం (స్తంబాద్రి), అక్టోబర్ 9, ప్రభాతవార్త ః** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఖమ్మం పార్టీ పరిశీలకులు కాట్రగడ్డ ప్రసూనను, తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య దేవర లతను మర్యాదపూర్వకంగా



కలిసి తదుపరి రాష్ట్ర తెలుగుదేశం నాయకులు ముదిరాజ్ సంఘం రాష్ట్ర అద్యక్షులు మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్‌ని బుధవారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో ఖమ్మం జిల్లాకు చెందిన టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేతుల నాగేశ్వరరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున, శ్రీనివాస్, నగర కన్వీనర్ మల్లెంపాటి అప్పారావు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ అన్నదానం

**రఘునాథపాలెం, అక్టోబర్26 ప్రభాతవార్త:** మాతృభూమి సేవా సొసైటీ, వాసవి మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన అన్నదానంలో పేదలకు ఉచితంగా అన్నదానం చేశా



రు. వైఎస్ఆర్‌నగర్ సమీపంలోని లక్ష్మినగర్‌లో సుమారు 120 మంది పేదలను గుర్తించి వారికి చేయూతనందించారు. లక్ష్మిరెడ్డి దంపతుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారికి పంపిణీ చేశారు. దాత మనోజ్ఞ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో మాతృభూమి సేవా సమితి అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి తారకరామ్, సభ్యులు పుష్ప,నవ్య,రమ, రాజు, సన పాల్గొన్నారు.

## విద్యాదానం మహాదానం

### -రాజ్యసభ సభ్యులు రవిచంద్ర

రఘునాథపాలెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న వారికి అపన్నహస్తం కింద చేయూతనందించి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసి ఇద్దరు అన్నదమ్ములకు తన వంతుగా చదువుల నిమిత్తం తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని దాతృత్వాన్ని చాటుకున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉదార స్వభావానికి నిదర్శనం. విద్యాదానం మహాదానం స్ఫూర్తితో మరోమారు తన దాన గుణాన్ని చాటుకొని ఆ కుటుంబాలకు బాసటగా నిలిచారు. ఖమ్మం నియోజకవర్గంలోని



రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన మొగిలిశెట్టి శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. వారిలో పెద్ద కుమారుడు శశి అభినయ్ ఇంజనీరింగ్ చదవుతున్నాడు. చిన్న కుమారుడు పవన్ విలాస్ ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్నాడు. వీరి తల్లిదండ్రులు చిన్నతనంలోనే వ్యాధి భారినపడి ఒకరి తరువాత ఒకరు మరణించారు. అనాధలై తల్లిదం డ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అన్నదమ్ములు సమీపంలోని తనికెళ్ళ గ్రామంలో వారి అమ్మమ్మ వద్ద ఉంటున్నారు. వీరిద్దరు చదువుకోవాలని ఆకాంక్ష, పట్టుదల ఉండటంతో చేతులు చిల్లి గవ్వ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో చదివించేవారు లేక తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిని విద్యార్థుల దీన స్థితిని సీనియర్ జర్నలిస్టు, టీజేయు జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ చొరవ తీసుకున్నారు. సదరు విద్యార్థుల పరిస్థితిని కుటుంబ దుస్థితిని ఆ ఇద్దరు విద్యార్థులకు అండగా ఉండాలనే లక్ష్యంతో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. మనసు చలించిన ఆయన వారి విద్యాబోధనకు రూ.30వేల చొప్పున ఇరువురికి రూ.60వేలు తనికెళ్ళ గ్రామ పెద్దలు పెదమళ్ల సత్యం, తొగరం రామారావు, యాసా తిరుపతిరావు,ఆకుతోట పుల్లారావు సమక్షంలో అందజేశారు. అంకితభావంతో చదువుకు పేదరికం అడ్డుకాకూడదని భావించి రవిచంద్ర లాంటి దాత సహకారం అందించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థిక సాయం

**రఘునాథపాలెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు వివిధ కారణాల రీత్యా మృతి చెందిన ఐదుగురు బాధిత కుటుంబాలకు బుధవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఐలా వెంకటరత్నం, వంకాయల వీరస్వామి, వంకాయల మణెమ్మ, నేలాల భారతమ్మ,అంతోటి సుందర్‌రావు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల నగదును అందించారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్ స్వయంగా బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా శ్యామ్‌సుందర్, ఉప సర్పంచ్ మేక స్వాతి, మాజీ జడ్పీటీసీలు కుర్రా భాస్కర్‌రావు, వీరు నాయక్, నాయకులు ఉప్పెర్ల కొండల్‌రావు, అనుబోతు రామస్వామి,ఐలా కాంతారావు, ఐలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'రామానుజన్' గణిత టాలెంట్ పరీక్ష



**ఖమ్మం (విద్యావిభాగం), అక్టోబర్ 26, ప్రభాతవార్త ః** ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త 'శ్రీనివాస రామానుజన్' పేరిట రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ' వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మొదటి దశ గణిత టాలెంట్ పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, రెండవ దశ పరీక్షకు ఎక్కువ సంఖ్యలో ఎంపికైనట్లు 'హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం' బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామానుజన్ ఎడ్యుకేషన్ సొసైటీ, రామానుజన్ గణిత లైబ్రరీ, రామానుజన్ మ్యూజియం వారు సంయుక్తంగా సెప్టెంబర్ 18న రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో గణిత టాలెంట్ పరీక్షను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించే పరీక్షలో గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నావళితో కూడిన పరీక్ష నిర్వహించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థులందరిలో ఎక్కువ మార్కులు సాధించిన వారిని ఎంపిక చేసి సెకండ్ లెవల్‌కు పంపడం జరుగుతుందని వారు వివరించారు. 100 మార్కులకు సాధించిన వారిని ఎంపిక చేసి సెకండ్ లెవల్‌కు పంపడం పరీక్షా ఫలితాలలో తమ విద్యా సంస్థ నుండి 6వ తరగతిలో 12మంది, 7వ తరగతిలో 9మంది, 8వ తరగతిలో 13మంది, 9వ తరగతిలో 6మంది, 10వ తరగతిలో 4మంది విద్యార్థినీ, విద్యార్థులు రెండవ లెవల్‌కు ఎంపికై నవంబర్ 6వ తేదీన నిర్వహించే ఫైనల్ పరీక్షకు హాజరౌతారని వారు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను బుధవారం 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్ పార్వతీరెడ్డి, కరస్పాడెంట్ పి రవిమారుత్‌లు అభినందించి ఫైనల్ పరీక్షలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఫౌండేషన్ ఇన్‌చార్జీలు ఉమామహేశ్వరరావు, నాగరాజు, గణిత శాస్త్ర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జన్మదిన వేడుకలు

## -భారీ అన్నదానం, వస్తు సామాగ్రి పంపిణీ

**స్తంభాద్రి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** మన ఆశ్రమం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి జన్మదిన వేడుకలు వికాసతరంగిణి వారిచే ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ కాలనీలో జరిగిన వేడుకల్లో ఖమ్మం జిల్లా వికాసతరంగిణి అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు సమక్షంలో పేదలకు ఉచితంగా రగ్గులు, గ్లాసులు,నివాసానికి ఉపయోగపడే రేకులను పంపిణీ చేశారు.జడ్పీ సెంటర్ పోలాస్ జ్యూస్ సెంటర్ ప్రాంతంలో భారీ అన్నదానం చేశారు. అనంతరం కమాన్‌బజార్ వెంకటేశ్వరస్వామి దేవాలయం



నుండి పాత మున్సిపాలిటీ, బ్రహ్మణబజార్, రామాలయం వీధి గుండా శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ పునుకొల్లు నీరజ హాజరైన 1200 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేశారు.అనాధ ఆశ్రమంలో అన్నదానంతో పాటు వివిధ రకాల సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, వైరా జడ్పీటీసీ కనకదుర్గ, జిల్లా వికాసతరంగిణి అధ్యక్షులు పోలా శ్రీనివాస్, నిర్వాహకులు పారేపల్లి లక్ష్మినారాయణ, మదుసూదన్‌రావు, పద్మ, వేణు, పల్లవి, విజయలక్ష్మి, సిరం కృష్ణప్రసాద్, మల్లెంపాటి రమేష్, శాంతిశ్రీ, శ్రీదేవి, ఉష, రాధ పాల్గొన్నారు.






# పోడుభూముల సర్వేలో జరిగిన అన్యాయంపై ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు

అశ్వాపురం,అక్టోబర్26,(ప్రభాతవార్త.

మండలంలోని కళ్యాణపురం పోడుభూముల సర్వేలో తమకు అన్యాయం జరిగిందంటూ బుధవారం భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ది సంస్థ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రుకు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో 65మంది ఉమ్మడిగా కొట్టిన పోడు భూములను కొంతమంది అన్యాయంగా ఎఫ్ఆర్సి చైర్మన్, పంచాయితీ కార్యదర్శి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో కుమ్మక్కై ఒక్కొక్కరికి 5ఎకరాల చొప్పున సర్వే చేయించుకోవడంతో, మిగతా రైతులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఇదే



విషయమై మండల తహశీల్దార్,ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. బానోత్ చంద్రు, రామ్‌లాల్, రమేష్, తావు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**-పోలీస్ అమల వీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**-డిఎస్పీ రాఘవేంద్రర్‌రావు**

మణుగూరు క్రైమ్,అక్టోబర్ 26 (ప్రభాతవార్త:




పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం యువత,పోలీస్ శాఖ వారు కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్, సినిమాహల్ సెంటర్,తెలంగాణ చౌరస్తా మీదుగా సురక్షా బస్టాండ్ మరల అంబేద్కర్ కూడలి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాఘవేంద్రర్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎంతో మంది పోలీసు వీరులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వాహణలో ప్రాణాలర్పించారన్నారు. పోలీస్ అమరవీరుస్నీ స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. సిఐ.ముత్యం రమేష్, ఎస్సైలు, రాజ్‌కుమార్, పురుషోత్తం, అశ్వాపురం ఎస్సై జితేందర్,నాగుల్ మీరా,ఏడుళ్ల బయ్యారం ఎస్సై సూరి, ఏఆర్ ఎస్సై రంజిత్, స్థానిక యువత,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు రిక్రూట్‌మెంట్ శారీరక దారుడ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

మణుగూరు, (ప్రభాతవార్త, అక్టోబర్26:



తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ పోలీసు విభాగంలో వివిధ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శారీరక దారుడ్య శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మూడు నెలల పాటు అనుభవజ్ఞులైన శిక్షకులచే ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం భద్రాద్రి స్టేడియం పీవీ కాలనీ నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కొరకు మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగుల, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలు, భూ నిర్వాసిత, పరిసర గ్రామాల నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ అండ్ కానిస్టేబుల్ పోలీసు విభాగంలో వివిధ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులు ఈనెల 31లోపు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు అందజేయాలని ఆయన తెలిపారు.

## అయ్యప్పలకు అన్నదానం

మణుగూరు, (ప్రభాతవార్త, అక్టోబర్26:

మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీ నందు శ్రీకాళీమాత ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు పండిట్ ఉప్పల సత్యనారాయణ శాస్త్రీ ఆధ్వర్యంలో 100 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉప్పల సత్యనారాయణ శాస్త్రీ మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా మాలధారణ చేయడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం కార్తీక మాసం ప్రారంభం రోజు నుంచి 41 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహించబడుతుందని అన్నారు. 21 సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప దీక్షలతోపాటు శివ దీక్షలు, భవానీ దీక్షలు కూడా స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గురు స్వామి, పొనగంటి కృష్ణ, బేతంచర్ల వెంకటేశ్వర్లు, రామమూర్తి, సత్యం, శ్రీను, చామంచుల కృష్ణ, బాబి, ఎల్లారావు, మధు తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు సన్నాహాలు

అశ్వాపురం,అక్టోబర్26,(ప్రభాతవార్త.



మండలపరిధిలోని మల్లెలమడుగు పంచాయితీలో నెలకొన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు కమటం భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన సామాజిక కార్యకర్త కర్నె రవితో కలిసి మల్లూరు నర్సింహస్వామి ఆలయ వ్యవస్థాపకులు రాఘవాచారిని సంప్రదించగా, ధ్వజస్తంభ ప్రతిష్టకు హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నిర్వాసిత రైతులకు చెక్కులు పంపిణీ

మణుగూరు, (ప్రభాతవార్త, అక్టోబర్26:



మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)కు బొగ్గు రవాణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 25 మంది నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెక్కులు మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అందజేశారు. మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసీ-4 రోడ్డు అభివృద్ధి చేయాలి

మణుగూరు, (ప్రభాతవార్త, అక్టోబర్26:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4కు వెళ్లే ద్విచక్ర వాహన రహదారి మెరుగు పరచాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్య క్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం పీకేఓసీ-4ను సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. టీబీజీకేఎస్ నాయకులు వర్మ, మల్లేష్ పాల్గొన్నారు.

## ఆకాశ దీప మహోత్సవం

మణుగూరు, (ప్రభాతవార్త, అక్టోబర్26:



మణుగూరు పట్టణం శివలింగాపురం గ్రామంలోని శ్రీవైకుంఠ సీతారామ చంద్రస్వామి దేవాలయం నందు కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీప మహోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఆయల కమిటీ సభ్యులు రాంరెడ్డి, ఎస్వీ నాయుడు, బానోతు లక్ష్మన్, వడ్డ సత్యం, సూర్య, జగన్, భాస్కర్, దుర్గారావు, ప్రసాద్, నర్సింహారావు, శేఖర్, చిత్తలూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులందరికి పట్టాలు జారీ చేయాలి

అశ్వాపురం,అక్టోబర్26,(ప్రభాతవార్త.

మండలంలోని పోడు సాగుదారులందరికి, పెండింగ్‌లోవున్న 2006 అటవీ హక్కుల దరఖాస్తుదారులకు, హరితహారంలో అర్హులైన పోడు సాగుదారులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవి డిమాండ్ చేశారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటి పిలుపులో భాగంగా బుధవారం మణుగూరు సబ్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్ వి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పోడుభూముల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం



చేపట్టిన పోడుభూముల సర్వేను సమగ్రవంతంగా నిర్వహించాలని,కొన్ని ప్రాంతాల్లో గిరిజన,గిరిజనేతర పేదలమధ్య అభద్రతాభావం నెలకొల్పే విధంగా వుందని,కులాలమధ్య తేడాలు చూడకుండా ధనిక పేద తేడాలు చూడాలని,తాతల తండ్రుల కాలంనుండి పోడు సాగు చేసుకొని జీవిస్తున్న గిరిజనేతర పేదలకు భూమిపై హక్కు కల్పించాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన తహశీల్దార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు,మండల నాయకులు పావురాల లాలయ్య,వంక రామయ్య,పాయం కృష్ణ,కణితి భూపతి,పైదా భద్రయ్య,సోంది గోవమ్మ,గొంది లక్ష్మి,తాటి వెంకటేశ్వర్లు,మెస్స భద్రయ్య పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ముఖ్య కార్యనిర్వహణాధికారి


జెఎల్ గాంధీ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లెందు, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యాలత బుధవారం టేకులపల్లి మండలం గోల్యాతండా పంచాయతీలోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ని అన్ని పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దుద్దుకూరి బాలరాజు, ఎంపీవో జెఎల్ గాంధీ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులను నియంత్రించి పంటలను రక్షించాలి

**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** వ్యవసాయ పంటలను కోతుల విధ్వంసం నుంచి కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు బుధవారం డిమాండ్ చేశారు. తహాశీల్దార్ కార్యాలయం ఎదుటకోతులను నియంత్రించి పంటలను రక్షించాలని ధర్నా నిర్వహించారు. బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రూ. వేలాది పెట్టుబడితో రైతులు పంటలు పండిస్తే నిమిషాల వ్యవధిలో కోతులు పంటలకు నాశనం




చేస్తున్నాయని అన్నారు. శత్రు దేశాల సరిహద్దుల వద్ద సైన్యం మోహరించిన విధంగా ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కోతుల భారీ నుంచి పంటలను కాపాడేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. కోతులు మూలంగా రైతులు భారీగా నష్టపోతున్నారని పత్తి పంట కాపు దశ నుంచి 3నెలలు అదనంగా ఖర్చు 30వేల పంట కాపాల వ్యక్తి చెల్లించడం జరుగుతుందని, రైతులు ఇంటికి రెండు కుక్కలను పెంచాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజం నాగభూషణం, రాయల సత్యనారాయణ, బాదావత్ శ్రీనివాస్, గుగులోతు గబ్రునాయక్, భూక్యా రమణ, ఉప్పరి సూర్యనారాయణ, లావుడ్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలి



**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు తక్షణమే అందించాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాపంథా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇస్తామని హామీలు ఇచ్చి ప్రభుత్వం చాలా పరిమిత స్థాయిలోనే వాటిని పేదలకు అందించారని ఎన్నికలు వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశపెట్టి ఎన్నికలు అయిపోయాక పథకాలను అటకెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 100సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో వేలాదిమంది వీరులు తమ విలువైన జీవితాలను ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసం అర్పించారని, వారందరికి నివాళులర్పించడం కోసం నవంబర్ 1 నుంచి 7వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్వీ రాకేష్ , గుమ్మడి సందీప్, బీమిరెడ్డి రాము, చల్లా రాజు, లక్ష్మీ నర్స్, భాస్కర్, వేములపల్లి వీరన్న, బోగి భద్రయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తిక మాస ఉత్సవాలు ప్రారంభం

**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**





కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అద్యక్షులు గొట్టుపర్తి శివాజి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ప్రారంభమయ్యాయి, శివాలయంలో నిత్యాభిషేకాలు స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషక్త్రం నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 3న శివనామ ఏకాహం, 4న హరే రామ నామ ఏకాహం, 5న రామకృష్ణాపురం గ్రామంలో సువర్చన అభయాంజనేయ స్వామి దేవాలయంలో రామనామ ఏకాహం, 6న స్థానిక షీర్డీ సాయిబాబా మందిరంలో సాయినామా ఏకాహంతోపాటు శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్రదీపాలంకరణతో పాటు ఆలయంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఆలయంను విద్యుద్దీపాలతో ముంచెత్తారు.

## కామేపల్లిలో నిత్యాన్నదాన కార్యక్రమం

**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కామేపల్లిలోని షీర్డీ సాయిబాబా3 మందిరంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్ప భక్తుల నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుల్లయ్య గురుస్వామి బుధవారం తెలిపారు. 31వ పడిని పురస్కరించుకొని నవంబర్ 3వ తేదీ నుంచి 41రోజుల పాటు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 5సంవత్సరాలుగా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిత్యాన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రచార కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చెక్ డ్యాంకు మరమ్మత్తులు నిర్వహించండి



**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం ఊట్కూరు, జోగ్గూగూడెం గ్రామాల సమీపంలో నిర్మించిన అంగడిరేవు చెరువు చెక్ డ్యాం పూర్తిగా దెబ్బతినడంతో సాగునీరు అంతా వృధాగా పోతుందని ద్వారా వరద నీటి ఉధృతికి పంటల పరంగా కూడా నష్టపోతున్నామని రైతులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న డ్యాంకు మరమ్మత్తులు నిర్వహించి పంటలకు నీరు అందించి ఆదుకోవాలని, వృధాగా పోతున్న సాగునీటిని అరికట్టాలని కోరారు. ఈ విషయమై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని యువజన రైతు సంఘం అద్యక్షులు బాలకృష్ణ డిమాండ్ చేశారు.

## యువకుని ఆత్మహత్య

**కామేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



పురుగు మందు సేవించి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోవింద్రాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు అజ్మీర మహేష్ (34) కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది మద్యం సేవించిన సమయంలో తాళ్ళకుంట చెరువు వద్దకు వెళ్ళి పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య ఇరువురు పిల్లలు కలరు. మృతుని సోదరుడు నరేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## పోలీసు ఉద్యోగాల నియామకం కోసం దరఖాస్తు గడువు పొడగింపు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**




పోలీసు ఉద్యోగాల నియామకం కోసం శారీరక దారుఢ్య, రాత పరీక్షకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలు, స్థానిక భూనిర్వాసిత, యువతీ, యువకులకు పోలీసు నియామక ఉద్యోగాలు సాధించడానికి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శారీరక దారుఢ్య, రాత పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన సబ్ ఇన్స్‌స్పెక్టర్, కానిస్టేఉబుల్ విభాగాల్లో వివిధ ఉద్యోగాల ప్రాథమిక రా పరీక్షలో అర్హత సాధించిన వారికి అనుభవజ్ఞులైన శిక్షకులచే శారీరక దారుఢ్య శిక్షణ, రన్స్ అండ్ గోల్ఫ్ స్టేడియం 24 ఏరియాలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హత సాధించిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, సెలవు దినములు ఎక్కువగా రావడం వలన దరఖాస్తుల గడువు ఈ నెల 29 నుంచి 31 వరకు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో ప్రిలిమినరీ పరీక్షలో క్వాలిఫై అయినట్లు తెలియజేసే ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌తో ఈనెల 31వ తేదీ లోపు జీఎం కార్యాలయంలోని సింగరేణి సేవాసమితి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో త్రాసుపాము హల్‌చల్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రంలో త్రాసుపాము హల్‌చల్ చేసిన సంఘటన తిలక్‌నగర్ పంచాయతీలోని కుమ్మరి బస్తీలో బుదవారం చోటు చేసుకుంది. కుమ్మరి బస్తీ అంగన్‌వాడి కేంద్రంలో పెద్ద త్రాసు పాము వచ్చిందని ముందగా అంగన్‌వాడి టీచర్ గమనించి స్థానిక సర్పంచికి సమాచారం ఇచ్చింది. సర్పంచ్ స్నేక్ క్యాచర్ వెంకట్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే అంగన్‌వాడి కేంద్రానికి చేరుకొని పాము ఎక్కడుందో చూసి జాగ్రత్తగా పట్టుకొని దానిని అడవిలో వదిలేశారు. దీనితో అంగన్‌వాడి కేంద్రంకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

## మునుగోడులో విస్తృత ప్రచారం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొంపల్లి, కల్వకుంట్ల గ్రామపంచాయతీల్లో ఇల్లెందు ప్రాంత టీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రెండు పంచాయతీల ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లెందు టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బండారు వెంకన్న, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, మండల కోఆప్షన్ ఘాజీ, నీలం రాజశేఖర్ పాల్గొన్నారు.

# పామాయిల్‌కు మద్దతు ధర వచ్చేలా కృషి చేయాలి

### ఎమ్మెల్యేకు రైతు నాయకుల వినతి



*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*
పామాయిల్‌కు మద్దతు ధర వచ్చేలా కృషిచేయాలని కోరుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పామ్ గ్రోవర్స్ సొసైటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని మెచ్చా స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యేను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. పామాయిల్ గెలలు టన్నుకు రూ.20వేలుగా మద్దతు ధర నిర్ణయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురవాలని కోరారు. పామాయిల్ క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని కేంద్రం రద్దుచేయడంతో పామాయిల్ గెలల ధర భారీగా పడిపోయిందన్నారు. ప్రస్తుతం డీజిల్, ఎరువులు, డ్రిప్ పరికరాలు, కూలీలతో పాటు ఇతర ఖర్చులు 50శాతంకు పైగా పెరిగాయని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా గెలల ధర రూ.20వేలు ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగు విస్తరణకు పెట్టుకున్న లక్ష్యాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వ లక్ష్యం వేగవంతం కావాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి టన్ను పామాయిల్ గెలలకు రూ.20వేలు వచ్చేలా కృషిచేయాలని కోరారు. దీనిపై స్పందించిన మెచ్చా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించి కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరావు, తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల పరిష్కారం దిశగా కృషి:ఎమ్మెల్యే





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
పోడు భూముల సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఉన్న ఆయనకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పోడు రైతులు, సాగు దారులు తమ తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. మండలంలోని ఆసుపాక గ్రామంలో రైతులు మాట్లాడుతూ 30ఏళ్ళుగా తాము సాగు చేసుకుంటున్న భూములకు సర్వే చెయ్యని పరిస్థితి నెలకొందని వివరించారు. అదే విధంగా కన్నాయిగూడెం, కావిడగుండ్ల, అనంతారం, పండువారిగూడెం గ్రామాలకు చెందిన గ్రామస్థులు ఎన్నో ఏళ్ళుగా సాగు చేస్తున్న భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మెచ్చా స్థానిక తహశీల్దార్ చల్లా ప్రసాద్, రేంజర్ అబ్దుల్ రెహ్మాన్‌లను పిలిపించి పై అంశాలపై మాట్లాడారు. అర్హులైన రైతుల భూములు సర్వే చేయాలని తాను ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్త పాస్‌పుస్తకాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆయన మండలంలోని గుమ్మడవల్లి, నారాయణపురం, ఉసిర్లగూడెం గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు, మందపాటి మోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్, బిర్రం వెంకటేశ్వరావు, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త*
రాహుల్ గా ంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని, మునుగోడు ఎన్నికలలోకాంగ్రేస్ అభ్యర్ధి పాల్వాయి స్రవంతి విజయం సాధించాలని మండల కాంగ్రేస్ ఇన్‌చార్జ్ వనమా గాంధీ ఆధ్వర్యంలో ములకలపల్లి జడ్పీటిసి సున్నం నాగమణితో కలిసి మండల కేంద్రంలోని దేవాలయాలలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పి.సి.సి మెంబర్‌గా రెండవ సారి ఎన్నికై మండలానికి విచ్చేసిన సున్నం నాగమణినిశాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రజల పార్టీ అని, రాబోయే ఎన్నికలలో కుటుంబ పాలనకు స్వస్తి చెప్పి కాంగ్రేస్‌ను గెలిపించాలని కోరారు.మునుగోడులో కాంగ్రేస్ పార్టీ ఓటు బ్యాంక్ చెక్కుచెదరలేదని, కాంగ్రేస్ అభ్యర్ధి గెలుపుఖాయమన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్ధికి కలిసి వస్తుందన్నారు. మునుగోడులో రెండోస్థానంకోసం టిఆర్ఎస్, బిజెపి పోటీ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దావా రామయ్య, గోళ్ళ ముత్తయ్య, ప్రసాద్, జమలయ్య, చల్ల పుల్లయ్య, కోటేశ్వరరావు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*
దమ్మపేట మండల పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు ఆధ్వర్యంలో లంపి స్కిన్ వ్యాదులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నేటి నుండి నవంబర్ 15 వరకూ దమ్మపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ టీకాల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది బృందాలుగా ఏర్పడి పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని కావున పాడి రైతులు గమనించి తమ పశువులకు టీకాలు వేపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బ ంది పాల్గొన్నారు.




## ప్రారంభమైన కార్తీక మాస పూజలు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా కార్తీక మాస తొలిరోజు పూజా కార్యక్రమాలను భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. శరదృతువు ఉత్తర భాగంలో వచ్చే కార్తీకమాసం నెలరోజులు పర్వదినాలే. కార్తీకంలో తెల్లవారుజామునే లేచి తలస్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించి, తులసి కోట ముందు భగవన్నామ సంకీర్తన చేస్తూ దూప, దీప, నైవేద్యాలు సమర్పించడం పలువురు భక్తులు నియన నిష్టలతో నిర్వహిస్తుంటారు. ఈక్రమంలో పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, శిరిడిసాయిబాబ ఆలయం, దాసాంజనేయ స్వామి దేవాలయం, బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ లక్ష్మిగణపతి దేవాలయంలో తెల్లవారుజామునుండే భక్తుల రద్దీ నెలకొంది. పలువురు భక్తులు దేవాలయాల్లో దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై కళాజాత



*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*
పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో బుధవారం దమ్మపేట మండలంలో పరిసార పరిశుభ్రతపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. మందలపల్లి, దమ్మపేట పంచాయతీలలో టీం లీడర్ నకిరికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, బోదకాలు వంటి విషజ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్, హరితహారం వంటి వాటిపై ఆటపాటలతో కళా ప్రదర్శనలు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, సెక్రటరీ వెంకటేశ్వరావు, దమ్మపేట హైస్కూల్ హెచ్ఎం మస్తాన్ అలీ, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు కళాబృంద సభ్యులు కాల్వకట్ట జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, గంధం సత్యవాణి, షేక్ కౌసర్ బాను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన గౌరవరం గ్రామపంచాయతీలో ఉన్న పైడాకుల మడుగు ప్రభుత్వ పాఠశాలను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి జ్యోతి బుధవారం సందర్శించి పాఠశాలలో విద్యార్ధులకు అందుతున్న విద్యను పరిశీలించారు. విద్యార్ధులతో మాట్లాడి విద్యార్ధులకు అందుతున్న విద్యపై అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాం శాలల్లోని పాఠాలను విద్యార్ధుల చేత చదివించారు. ఏజెన్సీలోని ప్రతి విద్యార్ధికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉన్నతమైన విద్య అభ్యసించినప్పుడే ఏజెన్సీ అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.చరణ్, ఉపాధ్యాయుడు రామకృష్ణలు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో కృత్రిమ కాలు ఏర్పాటు




వైరా,అక్టోబర్26,ప్రభాతవార్త:
వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో వైరాకి చెందిన ఆదూరి రాధాకృష్ణ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ సంవత్సరం క్రితం యాక్సిడెంట్‌లో తన కుడి కాలిని కోల్పోవడం జరిగింది. కృత్రిమ కాలు కోసం లయన్ పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు సంప్రదించగా గురుదత్తా చారిటబుల్ ట్రస్ట్ వారితో మాట్లాడి పూర్తిగా ఉచితంగా కృత్రిమ కాలును ఏర్పాటు చేయడంతో పాటు గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి కృత్రిమ కాలు ఏర్పాటు చేసిన గురుదతానత చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్‌క్లబ్ ద్వారా ఇప్పటివరకు చాలా మందికి కృత్రిమ కాళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, కొమ్మినేని శివప్రసాద్, నూతకాని శ్రీకాంత్, సూర్యదేవర శ్రీధర్, గజ్జల శ్రీను పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగఫలం మరువలేనిది: ఏసిపి

## పోలీసుల ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ



వైరా,అక్టోబర్26,ప్రభాతవార్త:
వైరాలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా వైరా రింగు రోడ్డు నుండి పాత సెంటర్, మధిర రోడ్డు వరకు సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగఫలం మరువలేనిదని, పోలీస్ అమరవీరులను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్21న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా, మధిర సిఐలు తాటిపాముల సురేష్, మురళి, సబ్‌డివిజన్ ఎస్సైలు శాఖమూరి వీరప్రసాద్, పి.సురేష్, వెంకన్న, యాయాతి రాజు, కవిత, మేడా ప్రసాద్, పొదిలి వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీకమాసం ఆరంభం ఆలయాలు ముస్తాబు



వైరా,అక్టోబర్26,ప్రభాతవార్త:
కార్తీకమాసం నెలరోజుల పాటు మహోత్సవాలు నిర్వహించేందుకు శివాలయాలు, దేవాలయాలు ముస్తాబయ్యాయి. వైరాలోని పాత శివాలయం, అయ్యప్ప దేవాలయం, సాయిబాబా గుడిలో పూజలు మొదలయ్యాయి. తొలిరోజు అఖండ దీపం ప్రారంభంతో పూజలు మొదలయ్యాయి. ఉత్సవాలు ప్రముఖమైన నాగులచవితి ఈ నెల29న జరగనుంది. నవంబర్7న కార్తీక పౌర్ణమి వేడుకలకు శివాలయాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కార్తీకమాసం నెలరోజులు ప్రజలు నిష్టతో ప్రాత:కాల అభిషేకాలు, దీపారాధనలతో సకల శుభాలు కలుగుతాయని, గ్రహ దోషాలు తొలిగిపోయి ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించేందుకు ఆస్కారం ఉందని వైదిక పెద్దలు చెబుతున్నారు.

## మినీ స్టేడియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వైరా,అక్టోబర్26,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో రెసిడెన్షియల్ పాఠశాల ప్రక్కన ఉన్న మినీ స్టేడియం పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పి.గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ఆయన సంబంధిత కాంట్రాక్టర్‌కు పనులు త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీలానదర్ అరుణ, మున్సిపాల్ ఏఈ అనిత, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామిరెడ్డి, ఆర్‌ఐ క్రాంతికుమార్, పలువురు మున్సిపాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి




నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త
విద్యార్థుల మధ్య తలెత్తుతున్న పలు వివాధాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎబిఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు నాయకులు బొల్ల నరేష్, గుర్రం అజయ్‌లు డిమాండ్ చేశారు. ఎబీఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో పరకాల(బాయ్స్) సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు విద్యార్థుల మధ్య గొడవ సంఘటనపై వరంగల్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్(ఆర్సీవో) విద్యారాణికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడం వల్లనే విద్యార్థులు గొడవలు పడుతున్నారని అన్నారు. గొడవ జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినప్పటికి కూడా ప్రిన్సిపాల్ సంఘటన జరిగిన సమయంలో లేకపోవడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసినా కూడా పట్టించుకోకపోవడం ఇది నేటి సమాజంలో షెడ్యూల్ కులాల విద్యార్థుల పట్ల పై అధికారుల వివక్షత కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ సంఘటనపై న్యాయ విచారణ చేపట్టి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిందిగా కోరారు. అదేవిధంగా గురుకుల పాఠశాల మంచినీటి సౌకర్యం, గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయవల్సిందిగా కోరారు.

## కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు బీసీ జనగణన చేపట్టాలి

నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జనగణన చేపట్టాలని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి డిమాండ్ చేశారు. ఓంకార్ 14వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఆయన చనిపోయి 14 సంవత్సరాలు అయినా వారి యొక్క ఆశయాలు చాలా గొప్పవని ఆయన అన్నారు. ఓంకార్ అసోంబ్లీలో నిత్యం ప్రజా సమస్యలపైన మాట్లాడేవారని అన్నారు. బీసీ జన గణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని అన్నారు. దేశంలో నూటికి 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలకు రిజర్వేషన్ ప్రకారం సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, సొల్లేటి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు జల్లి బుచ్చయ్య, అల్లి సాహెబ్, మేకల యాదగిరి, కందిక యాకయ్య, గడ్డమీది సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## పల్లె ప్రకృతి వనంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 26
సింగరేణి మండలం భాగ్యనగర్ తండా పంచాయతీ పరిధిలోగల పల్లె ప్రకృతివనంలో బుధవారం పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. సర్పంచ ఇస్లావత సుజాత బన్సీలాల్ పర్యవేక్షణలో పంచాయతీ మల్టీవర్కస్‌సిబ్బంది పనులు చేపట్టారు. పల్లె ప్రకృతివనంలో గల పార్కులో చెత్త చెదారం తొలగించటంతోపాటు ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో ఏర్పడిన పిచ్చిమొక్కలను తొలగించారు. ప్రకృతివనంలో ఎండిపోయిన చెట్ల స్తానంలో కొత్తవి నాటటంతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పనులు నిర్వహించారు ఈ సందర్బంగా సర్పంచ్ మట్లాడుతూ పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించటంతోపాటు చెత్తచెదారం లేకుండా పంచాయతీ ట్రాక్టర ద్వారా తొలగిస్తున్నామన్నారు. పంచాయతీలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే అంతర రహదారులకు సిసి నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇటీవల పంచాయతీకి మంజూరైన సింగరేణి నిధులతో పాటు ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల ద్వారా పలు సిసి రోడ్లనిర్మాణం పూర్తిచేసినట్లు చెప్పారు. పంచాయతీలో రహదారుల పక్కన ఎవిన్యూ ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టామని మరికొన్ని రహదారులలో రెండు విడుతల మొక్కలు నాటుతామని చెప్పారు.

## రహదారికి మరమ్మత్తులు చేయరా..?



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 26
సింగరేణి మండలం గాజులతండా ద్వారా సీతారాంపురం వెళ్లే లింక్ రహదారి మార్గంలో మట్టి రహదారిని మరమ్మత్తులు లేకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సుమారు 2 కిమీ గల రహదారి మార్గం ద్వారా ప్రతి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండటంతోపాటు ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయ పనులు ఈ మార్గం ద్వారానే నిర్వహించుకుంటున్నారు. వర్షాకాలంలో ఈ రహదారి మార్గంలో లోతైన గుంటలు ఏర్పడి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. దీనికి సంబంధించి పంచాయతీల లింక్ దారి కావటం ద్వారా రెండు పంచాయతీలు పట్టించుకోకపోవడంతో బురదమయమై రహదారి మార్గం ఇబ్బందికరంగా మారింది. దీనికి సంబంధించి మండల అధికారులు జోక్యం చేసుకుని మెటల్ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌస్

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుదవారం నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను వారికి తెలియ జేస్తూ, పోలీస్ స్టేషన్ యొక్క పని విధానం ఎలా ఉంటుందో వారికి వివరించారు.

# మునుగోడులో కల్లూరు టీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

*కల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు టీఆర్ఎస్ పార్టీ నాయకులు మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వరి కల్లాల్లో రైతులను, ఎస్సీ కాలనీల్లఓ ఓటర్లను కలిసి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై విస్తృత ప్రచారం చేపడుతున్నారు. మసీదుగూడెం, శెరిల్లా తదితర గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు, నమూనా, ఈవిఎంతో ప్రచారం చేస్తున్నారు. మునుగోడు అభివృద్ధి టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని, టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టితో గెలిపించాలని కోరుతూ ప్రచారంలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి భూలక్ష్మి భూపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నర్సా రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, నాయకులు మల్లూరు అంకమరాజు, మశీదుగూడెం ఇంఛార్జిలు, కప్పలబంధం, సిద్దారం సర్పంచ్‌లు నందిగం ప్రసాద్, సాధు జానకీరం, కల్లూరు మండల టీఆర్ఎస్ నాయకులు, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పసుమర్తి చందర్‌రావు, టీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు బైర్ల కాంతారావు, ఎండి. అయుబ్, వార్డు సభ్యులు ఉబ్బన పుల్లారావు, నరేందర్‌రెడ్డి, బొల్లెపోగు రవి, పసుపులేటి శ్రీనివాసరావు, కనకపూడి జయరాజు, కుంచాల గురవయ్య, మోదుగు ఆశీర్వాదం, కంభంపాటి పుల్లాచారి, ఈసుబ్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మాతిపోగు రాము, గద్దల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి నాగరాజు, ఖమ్మంపాటి దేవదాస్, కిన్నెర యాకోబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన కాలువ కట్టను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*పెనుబల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని టేకులపల్లి సమీపంలోని ఎన్ఎస్‌పి కాలువ క్రాస్ వాల్ వద్ద కోతకు గురైన కాలువ కట్టను పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల క్రితమే బయ్యన్నగూడెం సమీపంలో కాలువ కట్ట తెగి, రైతులకు ఎంతో పంట నష్టం సంభవించిందని, అంతేగాక, కాలువ కట్ట తెగిన మూలంగా నీటి సరఫరాను ఆపివేయడంతో రైతుల పంట చివరి దశలో ఉండటం వలన ఇప్పటికే నీటి సదుపాయం లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, మళ్ళీ టేకులపల్లి వద్ద కూడా కట్ట తెగితే పంట పొలాలకు చేతికి రావని కనుక ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి టేకులపల్లి వద్ద కూడా గండికి వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, తేజావత్ బాజీ



నాయక్, బాణోతు బాలాజి, చాదరాసిపల్లి రామారావు, భుక్యా పుల్లయ్య తదితరులున్నారు.

# వరి. మిరప పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 26*

తల్లాడ మండల పరిధిలోని వెంగన్నపేట, నూతన్‌కల్, మంగాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం వైరా వారి ఆద్వర ్యంలో వరి, మిరప పంటలను పరిశీలించారు. వెంగన్నపేటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగలు, అగ్గి తెగులు తట్టుకునే ఇంప్రూవ్ సాంబ వరిపంటను పరిశీలించారు వైరా శాస్త్రవేత్త డాక్టర్ జె హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు, అగ్గి తెగులు మానిపండు తెగులు గమనించారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నియంత్రణకు గాను ప్లాంటోమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రి మైసిన్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలానే అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లజల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రో తయోలిన్ 1.5 ఎంఎల్ లేదా కాసుగా మైసిన్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని



అదేవిధంగా మానిపండు తెగులు నివారణకు గాను కార్బండిజం 1 గ్రాము లేదా ప్రోపికోనజోల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా మిరపపంటలో వేరుకుళ్ళ , బ్యాక్టీరియా ఆకు మచ్చతెగులు గమనించామన్నారు. వేరుకుళ్ళ తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాము లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కల మొదలు, చుట్టుపక్కన మొక్కలు మొదలు తడిచేలా పోయాలని సూచించరు. బ్యాక్టిరియా ఆకు మచ్చ తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు , స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము, 10 లీటర్ల



నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కెవికె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, డాక్టర్ చైతన్య, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, ఎఈఓలు గురుమూర్తి, త్రివేణి రైతులు దుగ్గిదేవర నరసింహారావు, గాదె రాధాకిష ్ణమూర్తి, నరసింహారావు, కటికి నరసింహారావు, గాదె నరేష్, రాంబాబు, అనుమోలు వెంకట రామారావు, పువ్వాళ్ల నరసంహారావు, మల్లిడి వెంకటేశ్వరరావు, గుండ్లగాని నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వరరరావు తదితరులు పాల్గ ్న్నారు.

# నేడు ఆర్టీఓ కార్యాలయం ముందు ధర్నాలు

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 26*

ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీవో కారా ్యలయాల ముందు ధర్నాలు, నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చినట్లు తెలంగాణ రాష్ ్ట ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె లాల్‌మియా తెలిపారు. ఆ పిలుపులో భాగంగా బుధవారం తల్లాడ మండల కేంద్రంలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగం కీలకమైనదని, వస్తు రవాణా, ప్రజా రవాణా కల్పిస్తూ ప్రజా అవసరాలు చూస్తుందన్నారు. ప్రదానంగా లారీ, బస్సు, ఆటో, కారు, ట్రాక్టర డ్రైవర లాగా ఓనర కమ్ డ్రైవర్‌గా దాదాపు రాష్ట్రంలో పది లక్షల మంది పనిచేస్తున్నారని, వారిక ఎలాంటి భద్రత లేదని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని ,అర్హులైన డ్రైవర్లకు వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం గ్యారెంటీతో బ్యాంకు ఋణాలు ఇవ్వాలని , ప్రవేటు పైనాన్స్ దోపిడిని అరికట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఆర్టీఎ కార్యాలయంలో అవినీతి అరికట్టాలని, దళారీ వ్యవస్తను రద్దు చేయాలని, ప్రమాదాల్లో మరణించిన డ్రైవర్లకు ప్రభుత్వం కల్పించిన రూ. 5లక్షల భీమా రూ. 10లక్షలకు



పెంచాలని, సెంట్రల్ మోటార్ వెహికల్ సవరణ బిల్లు 2019ని రద్దుచేయాలని, ఆటో, మోటార్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలనే తదితర డిమాండ్లతో ఈనెల 27న వైరా ఆర్టీవో కారా ్యలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో మోటార్ వర్క్ర యూనియన్ నాయకులు దుప్పటి రాము, శివ రాజేష్, నాగ అశోక్, శ్రీను పాల్గొన్నారు.




## కల్లూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్



*కల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

కల్లూరు పోలీస్‌స్టేషన్‌ను ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు యస్. వారియర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ, పోలీస్‌ల పనితీరు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల అంశాలపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత శాఖలతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా విధి నిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంపై 5ఎస్ ఇంప్లిమెంట్‌పై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి ఎన్. వెంకటేష్, పెనుబల్లి రూరల్ సీఐ హనోక్, కల్లూరు ఎస్సై కొండలరావు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## కుప్పెనకుంట్ల ఎంపీటీసీను పరామర్శించిన టీఆర్ఎస్ మండల నాయకులు



*పెనుబల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామ ఎంపిటిసి నారుమళ్ళ లక్ష్మిబాబు ఇటీవల కాలంలో కాలికి ఆపరేషన్ చేయించుకోగా వారిని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావూ నాయక్, కుప్పెనకుంట్ల సర్పంచ్ ఆళ్ళ అప్పారావు, టీఆర్ఎస్ నాయకులు కర్నాటి వీరభద్రారెడ్డి, శీలం వెంకటేశ్వరరెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, నాగళ్ళ నరసింహారావు, కొప్పుల గోవిందరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు సీజ్

*పెనుబల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కోండ్రుపాడు గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను బుధవారం రెవెన్యూ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ రమాదేవి, ఆర్ఐ భాస్కర్ నాయక్ తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిపి ఆకస్మిక తనిఖీ

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కేశపురం గ్రామ పంచాయితీలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ బుధవారం తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్ ఎన్నెబోయిన ఉప్పలమ్మతో మాట్లాడుతూ.... విద్యార్థుల వివరాలు... పోషకాహారాల పట్టిక వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలను నిరంతరంగా పరిశుభ్రంగా చేసుకోవాలని, విద్యార్థులకు అంటువ్యాధులు రాకుండా శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో టీచర్లు విద్యార్థులకు నిరంతరం అందుబాటులో పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు వ్యక్తిగత శుబ్రత గురించి పిల్లలకు నేర్పాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభ/తవనం పౌష్టికాహారాన్ని అందించే ఆహార సౌకర్యాలు అనినన విద్యార్థులకు అందే విధంగా అంగన్వాడీ టీచర్లు చర్యలు తీసుకోవాలని ఆహార పట్టికలోఉన్న మోనోను సక్రమంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు అందిసునతన్న పౌష్టికాహారాన్ని కొన్ని గ్రామాల్లో కొంత మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వారికి అందివ్వకుండా వారి సొంత ఇండ్లకు మళ్ళిస్తున్నారని మాకు సమాచారం ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు పులుగుజ్జు వెంకటేశ్వరులు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దిన్, గ్రామ టీఆర్ఎస్ నాయకులు జక్కుల వీరన్న, గ్రామ కార్యదర్శి అఖిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా శ్రీరాములునాయక్



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
తెలుగు రాష్ట్రాల ఐఎన్టీయుసీ జాతీయ కార్యవరనగ సభ్యులుగా ధరావత్ శ్రీరాములు నాయక్‌ను కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసిన జాతీయ అద్యక్షులు సంజీవరెడ్డికి శ్రీరాములు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలుగు రాష్ట్రాల ఐఎన్టీయుసీ బ్యానర్‌ను తయారు చేసి పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంచుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల బచ్చోడు తండాకి చెందిన వ్యక్తి సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారి సమస్యలపై యూనియన్ యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కార్పొరేటర్ శక్తులను అప్పగించాలని కుట్ర పన్నుతోందని దీన్ని ఏమాత్రం మేము సహించమని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఉమ్మడి రాష్ట్రంలో ఉక్కు కర్మగారాన్ని ఏర్పాటు చేసి, చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని ఆయన అన్నారు. తెలంగాణ పాత్ర వాసి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేసి తర్వాత ఎంతో మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చారని అన్నారు. కానీ ఈనాటి పాలక బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పి స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికులను రోడ్డున పడేసేందుకు కుట్ర పడుతుందని ఆయన అన్నారు. దీనిని ఐక్యంగా ఎదుర్కొంటామని అన్నారు. ధరావతు శ్రీరాములునాయక్ గతంలో మాదారం మైన్స్ సెక్రటగరీగాను, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగాను పనిచేసే విశేష సేవలు అందించారు.

# ఓటు కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోండి

**సారపాక, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ భగవాన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సారపాక, మేడే కాలనీ, వృక్ష కాలనీ, ముత్యాలంపేట, కాంట్రాక్ట్ కాలనీ ప్రాంతాలలో రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఆధార్ నెంబర్‌కు ఓటు కార్డుకు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. అలా చేయని యెడల ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు ఆగిపోతాయని, ఓటు కూడా ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యా



అక్బర్, విఆర్‌వో నాగేశ్వరరావు, శ్రీను, ముత్తయ్య, అరుణ, కృష్ణవేణి పాల్గొన్నారు. రెవెన్యూ బృందానికి సీపీయం పార్టీ మండల కమిటీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఏ ఒక్కరు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వాస్తవానికి ఇలాంటి ఆధార్‌కు ఓటర్ కార్డుకి లింక్‌కు లింకు పెట్టకుండా ప్రభుత్వం ఉండాల్సిన అవసరం ఉందని, ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగానే ఉందని, కొన్ని ప్రాంతాలలో అధికారులు వచ్చినప్పుడు పనులకు పోయిన వారు ఉంటారని వారికి రెవెన్యూ శాఖ ముందస్తు సమాచారం ఇచ్చి వారి గ్రామాలకు వెళ్ళి అవగాహన కల్పించాల్సిందిగా కోరారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఖానాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
అన్ని పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో వాసంతి అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎంపిపిఎస్ బుదరావుపేట పాఠశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సమార్థ్యాలు, భోదనను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులను కొలమానంగా ముందుకు తీసుకువచ్చి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంవో సారయ్య, ఎంఎన్‌వో మాంగ్య, పాఠశాల హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీంద్రచారి, సుమలత, రామయ్య, రాజ్‌కుమార్, అరుణ, ఆర్‌పిలు, భాస్కర్, రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి



**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మండల నోడల్ అధికారి సృజన్‌తేజా బుదవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు స్థానిక చెన్నారావుపేట, లింగగిరి, జల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మధ్యాహ్నా భోజన నిర్వాహణ ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు మనబడి అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. నోడల్ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్ వెంటనే అందివ్వాలని సూచించారు. వీటితో పాటే విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రజిని, మల్లయ్య, మదుసుధన్, ఈర్య, సిఆర్‌పి సంపత్ పాల్గొన్నారు.




## తెగుళ్ళ వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
వరి పంటకు సోకిన ఆకు ముడత తెగుళ్ళ వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి నందు ప్రజాపంథా కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ సంయుక్త మండలాల కమిటి ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సివై పుల్లయ్య మాట్లాడుతూ డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వే లైన్‌ను త్వరగా పూర్తి చేయాలని, కోదాడ టూ మహబూబాబాద్ ఫోర్‌వే హైవే రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, నేలకొండపల్లి ఆర్టీసి బస్టాండ్‌ను పునర్నిర్మాణం చేపట్టాలని, కోనాయిగూడెం మాజీ ఎంపిటిసి కొమ్మినేని పుష్పావతి పై దాడిచేసి గాయపర్చిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పగిడికత్తుల రామ దాసు, చాపల సత్యనారాయణ, యోహన్, పి.నాగేశ్వరరావు, చిర్రా బిక్షం, దామళ్ళ రామదాసు, కూరపాటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 28న పొంగులేటి జన్మదినం -ఉచిత వైద్య శిబిరం

**తిరుమలాయపాలెం,అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
ఈ నెల 28న మాజీ పార్లమెంట్ సభ్యులు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల రైతు బంధు కన్వీనర్ కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి స్వరాజనయం, రాఘవరెడ్డి, పిఎన్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని తిరుమలాయపాలెంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు చావా శివరామకృష్ణ తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు అనుభవం కలిగిన వైద్యులు డా॥ జి రాంపవన్‌కుమార్, గుండె వైద్య నిపుణులు డా॥ రావెళ్ళ రంజిత్, జనరల్ మెడిసిన్ నిపుణులు డా॥ కాంట్రాగడ్డ యమునా, శ్వాసకు సంబంధించిన వైద్యులు యార్లగడ్డ రజిత, శాస్త్ర చికిత్స నిపుణులు, వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులతో పాటు వాళ్ళకి పరీక్షలు చేయించి అవసరమైతే శస్త్ర చికిత్స కోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కి పంపించి చికిత్సలు నిర్వహిస్తామని రోగుల వ్యాధులను బట్టి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు పంపించి చికిత్సలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తిరుమలాయపాలెం మండల సమీప ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మహాసభలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**
డిసెంబర్ 5,6,7వ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలను విజయవంతం చేయాలని మండల సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు పనిచ్చారు. బుధవారం కొరట్లగూడెంలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్ద విధానాల వలన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోయిందని ఆయన చెప్పారు. వ్యవసాయాన్ని రంగాన్ని ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్న వ్యవసాయ కార్మికుల పరిస్దితి మరింత దయనీయంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. ఈ మహసభలలో వ్యవసాయ కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహసభలలో కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్ హాజరౌతారని చెప్పారు. ఈ మహసభలలో అధిక సంఖ్యలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ కోరారు. ఈ కార్యక్రమంలో దేగల వెంకటేశ్వరరావు, షేక్.లాల్‌పాషా, గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్, చల్లగుండ రమేష్, గురజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పనులను త్వరితగతిన పూర్తి చేయండి



### మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్
### అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

మధిర, అక్టోబర్ 26, ప్రభాతవార్త ః

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం ఆదేశించారు. కలెక్టర్ మధిర పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న 100పడకల ఆస్పత్రి సమీకృత మార్కెట్ భవనాలు మధిర చెరువుకట్ట అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. సమీకృత మార్కెటింగ్ భవనాల నిర్మాణాల వద్దకు వచ్చిన ఆయన పనులు పురోగతిని మున్సిపల్ ఏఈ నరేష్‌రెడ్డి, కాంట్రాక్టర్ కరివే సుధాకర్‌లతో సమీక్షించారు. పనులు వేగవంతంగా కొనసాగుతూ ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన నిర్మాణాలు విషయంలో పలు సూచనలను ఇచ్చారు. ఈ భవనాలను త్వరితగతిన పూర్తి చేస్తే మంత్రి కేటీఆర్ పర్యటనలో ప్రారంభించేందుకు అవకాశం ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ట్యాంక్ బండ్ నిర్మాణం పర్యాటకంగా చేపడుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ కాంట్రాక్టర్ మల్లాది వాసుకు పలు సూచనలు చేశారు. నిర్మాణాల విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన పనులు పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం వంద పడకల ఆస్పత్రి పవర్ నిర్మాణం పనులు పురోగతిపై అధికారులు గుత్తేదారుతో



మాట్లాడారు. అనంతరం మధిర మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న ఆయన అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, ఆర్డీవోఎంవి రవీంద్రనాథ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ అంబటి రమాదేవి, స్దానిక డిప్యూటీ తహశీల్దార్ కె రాజేష్, మధిర సీఐ ఓ మురళి, ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డిలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణంలో చేపట్టిన మిషన్ భగీరథ ఏర్పాట్ల పనులలో భాగంగా తవ్వకాలు చేసి పూరినత చేయకపోవడంపై పలు ఫిర్యాదులున్నాయని, వీటిని పూర్తి చేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో స్వచ్ఛ మధిర కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటించే అవకాశాలు ఉన్నాయని, వీటి నేపథ్యంలో అవసరమైన రీతిలో సమస్య అర్దం కావాలని ఆయన కోరారు.

**– కలెక్టర్‌కు వినతులు**

పట్టణంలో తొలగించిన బడ్డీ దుకాణాల చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని, అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్దలాలను సర్వే చేసి ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని, మిషన్ భగీరథ పైపులకు తవ్విన కాల్వలను పూడ్చడంతో పాటు రహదారులను మరమ్మత్తులు నిర్వహించాలని సీపీఐ జిల్లా బాధ్యులు బెజవాడ రవిబాబు, సీపీఎం నాయకులు కట్ట గాంధీ వేర్వేరుగా కలెక్టర్‌కు విన్నవించారు. వీటిపై స్పందించిన ఆయన అంశాలపై విచారణ చేయాలని ఆర్డీవో ఎంవి రవీంద్రనాథ్‌ను ఆదేశించారు.



## అయిల్‌ఫాం రైతులకు ఐదు కోట్ల నిధులు

**-బిందుసేద్య పథకాల కొరకు మంజూరు**

**-అంతర పంటల మొక్కల నిర్వహణ**

**-రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ**

**-నెరవేరనున్న నూరుశాతం లక్ష్యం**

రఘునాథపాలెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులను ప్రొత్సహించాలనే ఉద్ధేశ్యంతో ఈ ఏడాది భారీగా నిధులు మంజూరు చేసింది. ఈ పంటపై ఆసక్తి చూపుతున్న సన్న, చిన్నకారు రైతుల లక్ష్యం నెరవేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తల సమన్వయంతో వారిని చైతన్యపరుస్తున్నారు. జిల్లా ఉద్యానవనశాఖ, జిల్లా వ్యవసాయశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయిల్‌ఫాం సాగు, బిందు సేద్య పథకాల కొరకు నిధుల మంజూరు కేటాయింపు జరిగింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇక నుండి జిల్లాలో ఈ రెండు శాఖల చొరవతో ఈ పథకాలు ముందుకు తీసుకువెళ్లాలనే దిశగా రైతులను చైతన్యపరిచి పథకాల అమలు కొరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళుకువలపై దృష్టి సారించారు. ఖమ్మం జిల్లాకు అయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధులను త్వరలో ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఇప్పటికే అయిల్‌ఫాం పంటలపై దృష్టి మళ్లించిన అన్నదాతలు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కొత్తగా దరఖాస్తు చేసుకునే రైతులకు కూడా వెసులుబాటు కల్పించింది. ఈ పథకంలో భాగంగా బిందు సేద్యం పరిరకాలు అయిల్‌ఫాం మొక్కలకు సైతం ప్రభుత్వం నిధులను సిద్ధం చేసింది. అయిల్ ఫాం మొక్కలకు, అంతర పంటలకు మొక్కల నిర్వహణ, బిందు సేద్య పరికరాలకు సైతం ఈ ఐదు కోట్ల నిధుల నుండి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఆసక్తి ఉన్నటువంటి రైతులు ఉద్యానవన,వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి పంటల సాగువైపు మొగ్గుచూపాల్సి ఉంది. జిల్లాలో ఈ సంవత్సరం ఈ రెండు పంటల లక్ష్యం 12,100 ఎకరాలుగా నిర్ణయించారు. ఇప్పటి వరకు 3323 ఎకరాల్లో 699 మంది రైతులు ఆయిల్‌ఫాం మొక్కలు నాటారు. ఉద్యానవన, వ్యవసాయశాఖల అధికారుల సమన్వయంతో నూరు శాతం లక్ష్యం నెరవేరనుంది. ఈ మేరకు జిల్లా ఉద్యానవనశాఖ అధికారిణి జి.అనసూయ, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎం. విజయనిర్మల, ఖమ్మం డివిజన్ సహాయ సంచాలకులు జి. సందీప్‌కుమార్ అయిల్‌ఫాం సాగుకు సంబంధించిన నిధుల విడుదల, బిందు సేద్య పథకాల అమలు, రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్న నిధులు, రాయితీ తీరు తెన్నులను వివరించారు.



## సకాలంలో సీఎస్ఆర్ పనులను పూర్తి చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ బలరాం**

కొత్తగూడెం, అక్టోబర్ 26 – ప్రభాతవార్త:

సీఎస్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని డైరెక్టర్ బలరాం అన్నారు. హైదరాబాద్ సింగరేని భవన్ నుంచి బుధవారం అన్ని ఏరియాల జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగం, కేటాయింపులు, ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ కీలక పాత్ర పోషించాలని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద విడుదల చేయబడిన ఫండ్ పూర్తిగా వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని, ఒక ప్రాజెక్టు గ్రౌండ్ చేసిన తరువాత 2 సంవత్సరాల్లో పూర్తి చేసి బిల్లుల యుటిలైజేషన్ సర్టిఫికెట్ కార్పోరేట్ సీఎస్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో తప్పకుండా పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జీఎం పర్సనల్ సీఎస్ఆర్ కుమార్‌రెడ్డి, జీఎం సివిల్ రమేష్‌బాబు, కంపెనీ సెక్రటరీ సునీత, ఏజీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు, డీజీఎం ఫైనాన్స్ లాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు తయారు చేయాలి



**- మున్సిపాలిటీల్లో నత్తనడకన సమీకృత మార్కెట్ల నిర్మాణాలు**

**- ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, అక్టోబర్ 26 – ప్రభాతవార్త:

రానున్న వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. రానున్న వేసవిలో మున్సిపాలిటీల్లో మంచినీటి సమస్య రాకుండా చూడాలని, మున్సిపాలిటీల్లో ప్రధానంగా మంచినీరు, విద్యుత్, రహదారులు నిర్వహన బావుండాలని చెప్పారు. మంచినీటి సమస్య ఏర్పడుతున్న ప్రాంతాల్లో సమస్య నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ఇప్పటి నుంచే కార్యాచరణ తయారు చేసి అమలు చేయాలని అన్నారు. వైకుంఠధామాలు, సమీకృత మార్కెట్లు నిర్మానాలు నత్తనడకన సాగుతున్నాయని, కోట్ల విలువ చేసే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఐదుగురు కూలీలతో పనులు చేపిస్తుంటే ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయని ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వివరణ నిర్మాణాల్లో జాప్యానికి వివరణ తెలియజేయాలని ఈఈకి, డీఈకి షోకాజ్ నరోటీసులు జారీ చేయాలన్నారు. ఏడాది పాటు పనులు సాగతీస్తున్నారని, పర్యవేక్షణ కొరవడినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా పనులు చేస్తుంటే ఎందుకు మీలో చలనం రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్లు సీతాలక్ష్మి, వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అర్జున్, మున్సిపల్ కమిషనర్లు నవీన్, శ్రీకాంత్, అంకుషావలి, మాధవి, మున్సిపల్ డీఈలు, ఏఈలు, డీపీవోలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం నియామకాలపై ముఖాముఖి

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 26 – ప్రభాతవార్త:



జిల్లా కోర్టుకు నూతనంగా ప్రతిపాదించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంలో నియామక ప్రక్రియ కోసం 4 ఖాళీలు చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ 1, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ 1, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్2 పోస్టులకు గాను బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 21 మంది న్యాయవాదులు హాజరయ్యారు. న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని నిరుపేదల కోసం వారి తరపున నరూతనంగా నియమితులయ్యే న్యాయవాదులు కేసులను చూడటం జరుగుతుంఇ. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యూఢిల్లీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశానుసారం ఈ నియామకం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాం, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడవర్ వై.బాబురావులు పాల్గొన్నారు.